www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 70 | గురువారం | 02, జనవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥


## సంధ్య థియేటర్ ఘటనలో వివరణ ఇవ్వండి

### జాతీయ మానవ హక్కుల కమిషన్ నోటీసులు

హైదరాబాద్,జనవరి1(వార్త వేదిక సూర్య): సంధ్య థియేటర్ ఘటనలో వివరణ ఇవ్వాలని తెలంగాణ డీజీపీ, హైదరాబాద్ సీపీకి జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) నోటీసులు జారీ చేసింది. డిసెంబరు 4న పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి న్యాయవాది రామారావు.. ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు చేశారు. ప్రీమియర్ షోకి అల్లు అర్జున్ రావడం, పోలీసులు లాఠీఛార్జ్ చేయడం వల్లే తొక్కిసలాట జరిగి రేవతి మృతి చెందిందని, బాలుడికి తీవ్ర గాయాలయ్యాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన కమిషన్ సంధ్య థియేటర్ ఘటనపై సీనియర్ ర్యాంక్ పోలీసు అధికారితో విచారణ జరిపించి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. ఘటనపై నాలుగు వారాల్లో నివేదిక ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది.




## సమస్యల పరిష్కారం కోసం వస్తారు

- ఓట్లు మాత్రం వేయడం లేదు
- నవ నిర్మాణ సేన చీఫ్ రాజ్ ఠాక్రే




ముంబై,జనవరి1(వార్త వేదిక సూర్య): ప్రజలు సమస్యలు వచ్చినప్పుడు పరిష్కారంకోసం తమ పార్టీ వైపు చూస్తారని, ఎన్నికల్లో ఓటింగ్ సమయంలో మాత్రం విస్మరిస్తున్నారని మహారాష్ట్ర నవ నిర్మాణ సేన చీఫ్ రాజ్ ఠాక్రే అన్నారు. మహారాష్ట్ర ప్రజలకు వరుస ట్వీట్లలో ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా

మిగతా 2లో..

## రైతులకు కేంద్రం శుభవార్త

- ఫసల్ భీమా యోజన పథకం పొడిగింపు
- కేటాయింపులను రూ.69,515 కోట్లకు పెంపు
- డీఏపీ ఎరువుల బస్తాను రూ.1,350 లకే అందచేత
- రూ.3,850 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని పొడిగింపు
- కేంద్ర కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్




న్యూఢిల్లీ,జనవరి1(వార్త వేదిక సూర్య): దేశవ్యాప్తంగా రైతుల కోసం చేపట్టిన.. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని

మిగతా 2లో..

## ఎయిరిండియా విమానాల్లో వైఫై సౌకర్యం

- అందుబాటులోకి తెచ్చిన టాటా గ్రూపు



న్యూఢిల్లీ,జనవరి1(వార్త వేదిక సూర్య): టాటా గ్రూప్‌నకు చెందిన విమానయాన సంస్థ ఎయిరిండియా వైఫై ఇంటర్నెట్ సర్వీసులకు శ్రీకారం చుట్టింది. దేశీయ, విదేశీ విమాన సర్వీసుల్లో ఈ సేవలు అందుబాటులోకి తెచ్చింది. ఎయిర్‌బస్ ఏ350, బోయింగ్ 787-9తో పాటు ఎంపిక చేసిన ఏ321 నియో విమానాల్లో ఈ సేవలు లభిస్తాయి. దేశీయంగా ఈ తరహా సేవలందిస్తున్న తొలి విమాన

మిగతా 2లో..

## భగీరథమ్మ చెరువులో కూల్చివేతలు సక్రమమే

- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ




హైదరాబాద్,జనవరి1(వార్త వేదిక సూర్య): ఖాజాగూడ భగీరథమ్మ చెరువు ఎఫ్‌టీఎల్‌లో కూల్చివేతలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమర్థించారు. నిబంధనలు పాటిస్తూనే ఆక్రమణలు కూల్చివేశామని ప్రకటించారు. 'నీటి వనరుల్లోని నిర్మాణాలను నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేయవచ్చు. ఇటీవల జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ ఇదే అంశంపై తీర్పు ఇచ్చింది. చట్టాలను పాటిస్తూ, కోర్టులను గౌరవిస్తూనే ఆక్రమణలు తొలగిస్తున్నాం. మానవతా దృక్పథంతో 24 గంటల్లో ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చాం' అని రంగనాథ్ వివరించారు. హైదరాబాద్ ఖాజాగూడలోని బ్రహ్మనికుంట ప్రాంతంలో ఆక్రమణల తొలగింపులో హైడ్రా వ్యవహరించిన తీరుపై హైకోర్టు మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. నోటీసులు జారీ చేసి 24 గంటలు గడవకముందే కూల్చివేతలు చేపట్టడమేమిటని నిలదీసింది. దీనిపై గతంలో హైడ్రా కమిషనర్‌కు స్పష్టంగా చెప్పినా మళ్లీ అదే కొనసాగిస్తున్నారని, ఇలాగైతే

మిగతా 2లో..

## నగర వాసులకు రేవంత్ తీపి కబురు

- మేడ్చల్, శామీర్‌పేటలకు మెట్రో పొడిగింపు
- డిపిఆర్ సిద్ధం చేయాలని ఎన్వీరెడ్డికి ఆదేశం






హైదరాబాద్,జనవరి1(వార్త వేదిక సూర్య): రాష్ట్ర ప్రభుత్వం నగర వాసులకు తీపి కబురు చెప్పింది. మెట్రో రైలు పొడిగింపులో కీలక అడుగు వేసింది. హైదరాబాద్ ఉత్తర భాగం నగరవాసుల మెట్రో రైల్ కల నెరవేరబోతోంది. హైదరాబాద్ నార్త్ సిటీ వాసులకు నూతన సంవత్సర కానుకగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్యారడైజ్- మేడ్చల్ (23 కిలోమీటర్లు), జేబీఎస్-శామీర్‌పేట్ (22 కిలోమీటర్లు) మెట్రో కారిడార్ల డీపీఆర్‌ల తయారీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వెంటనే డీపీఆర్‌లను సిద్ధం చేసి మెట్రో రైల్ ఫేజ్-2 'బి'లో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతికి పంపించాలని హెచ్‌ఎంఆర్‌ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని ఆదేశించారు. పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, హెచ్‌ఎంఆర్‌ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డితో ఈ రెండు కారిడార్ల డీపీఆర్ తయారీ విషయంపై చర్చించి ఈ మేరకు సీఎం కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్యారడైజ్ మెట్రో స్టేషన్ నుంచి తాడ్‌బండ్, బోయిన్‌పల్లి, సుచిత్ర సర్కిల్, కొంపల్లి, గుండ్లపోచంపల్లి, కండ్లకోయ, ఆర్‌ఆర్‌ఆర్ ఎగ్జిట్ మీదుగా మేడ్చల్ వరకు దాదాపు 23 కిలోమీటర్ల కారిడార్ ఉంటుంది. జేబీఎస్ మెట్రో స్టేషన్ నుంచి విక్రమ్‌పురి, కార్ఖానా, తిరుమలగిరి, లోతుకుంట, ఆల్వాల్, బొల్లారం, హకీంపేట్, తూముకుంట, ఓఆర్‌ఆర్ ఎగ్జిట్ మీదుగా శామీర్‌పేట్‌కు 22 కిలోమీటర్ల మేర ఈ కారిడార్ విస్తరించి ఉంటుందని మెట్రో ఎండీ.. సీఎంకు వివరించారు. మల్కాజిగిరి ఎంపీగా ఉన్నప్పుడు ఈ ప్రాంతం ట్రాఫిక్ సమస్యలపై, ఈ కారిడార్ల రూట్ మ్యాప్‌లపై తనకు మంచి అవగాహన ఉందని సీఎం ప్రస్తావించారు. రూట్ మ్యాప్ విషయంలో ప్రస్తుత

మిగతా 2లో..

## ఆస్ట్రేలియా పర్యటనకు సీఎం రేవంత్

- 13న ఉన్నతస్థాయి బృందంతో వెళ్లనున్న సీఎం
- క్రీడా విశ్వవిద్యాలయ ఏర్పాటుపై పరిశీలన

హైదరాబాద్,జనవరి1 (వార్త వేదిక సూర్య): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 13వ తేదీన ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్నారు. రాష్ట్రంలో క్రీడావిశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే ఆస్ట్రేలియాలోని క్వీన్‌ల్యాండ్ విశ్వవిద్యాలయాన్ని ఆయన పరిశీలించనున్నారు. సిఎంతో పాటు ప్రభుత్వ సలహాదారుడు జితేందర్ రెడ్డి, సిఎస్ శాంతికుమారి, ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ జయేశ్ రంజన్, స్పోర్ట్ ఎండి సోనీ బాల, స్పోర్ట్ చైర్మన్ శివసేనా రెడ్డి వెళ్లనున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఈనెల 13వ తేదీ రాత్రి ఆస్ట్రేలియా బయలుదేరి వెళతారు.

మిగతా 2లో..

## 'నాపై కేసు పెడితే.. రేవంత్‌పై కూడా కేసు పెట్టాలి

- ఫార్ములా ఈ కేసు లొట్టపీసు కేసు
- ఏదో రకంగా జైలుకు పంపాలని చూస్తున్నారు
- మీడియా సమావేశంలో కెటిఆర్ వ్యాఖ్యలు
- పార్టీ నేతలు, అభిమానుల న్యూ ఇయర్ శుభాకాంక్షలు



హైదరాబాద్,జనవరి1(వార్త వేదిక సూర్య): కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేయటానికి బీఆర్‌ఎస్ కార్యకర్తలు పని చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కొత్త సంవత్సరంలో బీఆర్‌ఎస్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యాలయంలో పార్టీ అభిమానులు కెటిఆర్‌ను కలిసి అభినందనలు తెలిపారు. ఫార్ములా ఈ రేసు కేసుపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో కేటీఆర్ మాట్లాడుతూ.. ఫార్ములా ఈరేస్ కేసులో తెలంగాణ హైకోర్టులో ఏ తీర్పు వస్తుందో చూద్దామన్నారు. ఇందులో అవినీతే లేనప్పుడు.. కేసు ఎక్కడది అని ప్రశ్నించారు. ఏసీబీ ఎఫ్‌ఐఆర్ తప్పు అని వ్యాఖ్యలు చేశారు. ఈకేసులో ఈడీ ఎదుట ఈనెల 7న హాజరుపై తన లాయర్లు నిర్ణయిస్తారని తెలిపారు. ఏసీబీ కేసులో అస్సలు పస లేదని..తనకు న్యాయస్థానాల పై నమ్మకం ఉందన్నారు. ఫార్ములా ఈ కేసు లొట్టపీసు కేసు అంటూ వ్యాఖ్యలు చేశారు. 'పాపం.. నన్ను ఏదో రకంగా జైలుకు పంపాలని

మిగతా 2లో..

## మహారాష్ట్రలో మావోలకు ఎదురుదెబ్బ

సిఎం ఫడ్నవీస్ ఎదుట 11మంది మావోల లొంగుబాటు



ముంబయి,జనవరి1 (వార్త వేదిక సూర్య): మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట 11 మంది మావోయిస్టులు లొంగిపోయారు. బుధవారం గడ్చిరోలి జిల్లాలో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో ఈ మావోయిస్టులు లొంగిపోయారు. అయితే లోంగిపోయిన వారిలో.. తార్కా సిడం సైతం ఉన్నారు. గడ్చిరోలిలో గతంలో మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉండేదని.. అలాంటి ప్రాంతంలో పోలీసులు అవుట్ పోస్ట్ ఏర్పాటు చేశారన్నారు. అలాగే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గడ్చిరోలి ప్రాంతాన్ని చత్తీస్‌గఢ్‌తో అనుసంధానం చేస్తూ.. రహదారిని

మిగతా 2లో..

## అమెరికాలో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌లో విషాదం

- జనంపైకి దూసుకొచ్చిన ట్రక్
- పదిమంది మృతి

వాషింగ్టన్,జనవరి1(వార్త వేదిక సూర్య): అమెరికాలో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌లో విషాదం చోటు చేసుకుంది. అమెరికాలోని న్యూ ఓర్లియన్స్‌లో సెలబ్రేషన్స్ చేసుకుంటున్న జనంపైకి వేగంగా వచ్చిన ఓ మినీ ట్రక్ దూసుకెళ్లింది. ఈ ఘటనలో 10 మంది

మిగతా 2లో..



## అదానీతో విద్యుత్ ఒప్పందం రద్దు

- తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం

చెన్నై,జనవరి1(వార్త వేదిక సూర్య): అదానీ కంపెనీతో విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు తమిళనాడు ప్రభుత్వం బుధవారం వెల్లడించింది. సౌర విద్యుత్ కాంట్రాక్టులను దక్కించుకునేందుకు అదానీ భారీ కుంభకోణానికి పాల్పడ్డారని ఇటీవల అమెరికా పత్రిక ఫైనాన్షియల్ టైమ్స్ వెల్లడించిన సంగతి తెలిసిందే. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ (ఎఇఎస్ఎల్)తో స్మార్ట్ మీటర్ల సేకరణ కోసం తమిళనాడు పవర్

మిగతా 2లో..

## నేటి నుంచి టీజీ టెట్-2024 పరీక్ష



హైదరాబాద్,జనవరి1(వార్త వేదిక సూర్య): టీజీ టెట్ 2024 అర్హత పరీక్షలను ఈ నెల 2వ తేదీ నుంచి 20 వరకు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించనున్నారు. టెట్ పరీక్షలకు 2.75 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. టెట్ హాల్ టికెట్లు 2024. అనే వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. జనవరి 2వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పది రోజుల పాటు 20 సెషన్లలో పరీక్షలను నిర్వహించనున్నారు. ప్రతి రోజు రెండు సెషన్లు అంటే

మిగతా 2లో..

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి

## జూబ్లీ బస్‌స్టేషన్ ఆకస్మిక తనిఖీ

- సౌకర్యాలపై ప్రయాణికులతో మంత్రి పొన్నం ఆరా

హైదరాబాద్,జనవరి1 (వార్త వేదిక సూర్య): సికింద్రాబాద్ జూబ్లీ బస్‌స్టేషన్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. జేబీఎస్‌లో ప్రయాణికులతో మంత్రి పొన్నం ప్రభాకర్ ముచ్చటించారు. బస్ స్టేషన్‌లో టాయిలెట్స్ పరిశీలించారు..

మిగతా 2లో..



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## జూబ్లీ బస్ స్టేషన్

# ఆకస్మిక తనిఖీ

(మొదటి పేజీ తరువాయి)

రోడ్డు భద్రతా మాసంలో భాగంగా డ్రైవర్ లతో మాట్లాడి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలని సూచించారు.. క్యాంటీన్ లో ఆర్టీసీ ఉద్యోగులతో మాట్లాడారు.. క్యాంటీన్ లో నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. ఏశిబ లో ఉన్న కార్గో సెంటర్ ను పరిశీలించారు.. రోజూ ఇక్కడి నుండి వెళ్ళే ప్రయాణికులు సంఖ్య కార్గో ,పార్శిల్ లు ఎన్ని తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు..శానిటేషన్ సిబ్బంది తో మాట్లాడారు. బస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండలని సూచించారు. బస్ స్టేషన్‌లో ఉన్న షాపులను పరిశీలించారు . షాపులలో నాణ్యమైన ఆహార వస్తువులు ఉండాలని,కాలం చెల్లిన ఆహార వస్తువులు ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.. స్టాల్స్ లో అదనపు రేట్లకు వస్తువులు అమ్మరాదని ఒకవేళ అలాంటి పిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.. డ్రింకింగ్ వాటర్ ను పరిశీలించారు.. లాట్ ఫాం లను పరిశీలించారు. ఎలాట్ ఫాం లపై డిస్ ప్లే బోర్డులు కనిపించే విధంగా ఉండాలని సూచించారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.. మంత్రి పొన్నం ప్రభాకర్ వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురషెట్టి ఇతర అధికారులు ఉన్నారు..

## ఆస్ట్రేలియా పర్యటనకు సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

14, 15, 16, 17 నాలుగు రోజుల పాటు సిఎం బృందం పర్యటించనుంది. అక్కడ క్వీన్‌ల్యాండ్ విశ్వవిద్యాలయాన్ని ఈ బృందం పరిశీలించనుంది. తిరిగి ఈనెల 18వ తేదీన సింగపూర్‌కు ముఖ్యమంత్రి బృందం అక్కడ షాపింగ్ మాల్‌ను, క్రీడా ప్రాంగణాల నిర్మాణాలను పరిశీలించనుంది. అదే విధంగా సింగపూర్‌లో జరుగనున్న పారిశ్రామికవేత్తల సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొంటారు. అనంతరం 19వ తేదీన సింగపూర్ నుంచి స్విట్జర్లాండ్‌లోని దావోస్ వెళ్లి అక్కడ 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు పర్యటించనుంది. దావోస్‌లో 20 నుంచి 24వ తేదీ వరకు 5 రోజుల పాటు 'ప్రపంచ ఆర్థిక వేదిక' 55వ వార్షిక సదస్సు జరగుతుంది. సిఎంతో పాటు ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ఇతర ఉన్నతాధికారులు మూడు రోజులు ఈ సదస్సులో పాల్గొననున్నారు. 2024లో దావోస్ పర్యటన సందర్భంగా సుమారు రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం వేర్వేరు కంపెనీలతో ఒప్పందం చేసుకుంది. ప్రస్తుత పర్యటనలోనూ మరిన్ని పెట్టుబడుల ను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందం కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసింది. ఈ సదస్సులో 50కి పైగా దేశాల నుంచి ప్రభుత్వ, పారిశ్రామిక ప్రతినిధులు పాల్గొంటారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశాలున్న రంగాలను చాటిచెప్పడం ద్వారా విదేశీ పెట్టుబడులు ఆకర్షించేందుకు దావోస్ సమావేశాల్లో 'తెలంగాణ పెవిలియన్' పేరుతో ప్రత్యేక పెట్టుబడుల సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు.

## నగర వాసులకు రేవంత్ తీపి కబురు

(మొదటి పేజీ తరువాయి)

మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు కూడా వివరించి ఆయన సూచనలు, సలహాలు తీసుకోవాలని మెట్రో ఎండీని సీఎం ఆదేశించారు. డీపీఆర్ తయారీని 3 నెలల్లో పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తీసుకోవాలని సీఎం సూచించినట్టు మెట్రో ఎండీ తెలిపారు. మెట్రో ఫేజ్-2 'ఏ' భాగం మాదిరిగానే 'బి' భాగాన్ని కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ ప్రాజెక్టుగా రూపొందించాలని సీఎం ఆదేశించినట్టు చెప్పారు. ఈ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం అనుమతి కోసం పంపించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని.. ఈ మేరకు వెంటనే డీపీఆర్, ఇతర అనుబంధ డాక్యుమెంట్ల తయారీ చేపడుతున్నట్టు మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వివరించారు.

## ఎయిరిండియా విమానాల్లో వైఫై సౌకర్యం


(మొదటి పేజీ తరువాయి)

సంస్థ తమదేనని ఎయిరిండియా ఓ ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం న్యూయార్క్, లండన్, పారిస్, సింగపూర్ వంటి అంతర్జాతీయ మార్గాల్లో నడుస్తున్న ఎయిర్‌బస్ ఏ350, ఎయిర్‌బస్ ఏ321 నియో, బోయింగ్ బి787-9 ఎయిర్ క్రాఫ్ట్‌లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఎయిరిండియా వై సేవలను అందిస్తోంది. దీనికి కొనసాగింపుగా దేశీయంగానూ ఈ సేవలను ప్రారంభించినట్లు తెలిపింది. ల్యాప్‌టాప్, టా÷-లబెట్లు, ఐఓఎస్, ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్ వంటి డివైజుల్లో ఈ వై÷ సేవలను ఆనందించొచ్చు. విమానం 10 వేల అడుగుల ఎత్తుకు చేరాక ఈ సేవలు లభిస్తాయి. ఒకేసారి పలు డివైజులను వైకి కనెక్ట్ చేయొచ్చు. తొలుత కాంప్లిమెంటరీగా ఈ సేవలు లభిస్తాయని, త్వరలో మరిన్ని విమానాల్లోనూ ఈ సేవలను ప్రారంభించనున్నట్లు ఎయిరిండియా తెలిపింది.

## మహారాష్ట్రలో మావోలకు ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. అలాగే మొబైల్ టవర్లు సైతం నిర్మిస్తున్నారని గుర్తు చేశారు. ఇక మహారాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు.. ఇటీవల నాగపూర్‌లో ముగిశాయి. ఈ సమావేశాల్లో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడుతూ.. గత ఏడాది 33 మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మరణించారని చెప్పారు. ఇక గడ్చిరోలి జిల్లా ఉత్తర భాగం పూర్తిగా మావోయిస్టు రహిత ప్రాంతంగా మారిందని వివరించారు. అలాగే 55 మంది మావోయిస్టులను అరెస్ట్ చేయగా.. 33 మంది లొంగిపోయారని తెలిపారు. మావోయిస్టులపై తమ ప్రభుత్వం పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఇక వామపక్ష తీవ్రవాదాన్ని అణిచివేసేందుకు మూడేళ్ల కాలపరిమి విధించు కున్నామని ఈ సందర్భంగా సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ గుర్తు చేశారు. మరోవైపు గడ్చిరోలి ప్రాంతానికి చెందిన వందలాది యువత పోలీస్ శాఖలో చేరారన్నారు.



వారిలో 33 మంది యువకులు మావోయిస్టులు బాధితులు ఉన్నారని వివరించారు. ఇక మావోయిస్టుల అగ్రనేతలు సైతం లొంగి పోయి జనజీవన స్రవంతిలో కలిశారన్నారు. 2026, మార్చి మాసాంతం నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకొంది. అందుకోసం తనదైన శైలిలో ముందుకు వెళ్తుంది. ఇప్పటికే దేశంలోని చాలా రాష్టాల్లో్ మావోయిస్టుల ప్రభావం భాగా తగ్గిపోయింది. ఇంకా సోదాహరణగా చెప్పాలంటే.. తెలుగు రాష్టాల్రు, జార్ఖండ్, బిహార్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్టాల్లో్ వారి ప్రాబల్యం దాదాపుగా తుడిచి పెట్టుకుపోయింది. ఇక ఛత్తీస్‌గఢ్‌లో మాత్రం వారి ప్రాబల్యం కొంత స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో ఆ రాష్ట్రంలో సైతం భద్రత దళాలు, స్థానిక పోలీసుల సహాయంలో కూబింగ్ తీవ్రతరం చేసింది. అందులో భాగంగా పలు ఎన్‌కౌంటర్లు సైతం చోటు చేసుకున్నాయి. ఎన్‌కౌంటర్లలో దాదాపు 27 మంది అగ్రనేతలు మరణించిన విషయం విధితమే. ఇక దేశంలో మావోయిస్టుల నిర్మూలన కోసం .. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఉన్నతాధికారులతో ఎప్పటి కప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ.. కీలక సూచనలు చేస్తున్నారు.

# భగీరథమ్మ చెరువులో కూల్చివేతలు సక్రమమే

(మొదటి పేజీ తరువాయి)

మరోసారి కోర్టుకు పిలిపించాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఖాజాగూడలో చెరువు ఎఫ్‌టీఎల్ ప్రాంతమంటూ నిర్మాణాలను కూల్చివేయడాన్ని సవాలు చేస్తూ మేకల అంజయ్య తదితరులు మంగళవారం అత్యవసరంగా భోజన విరామ సమయంలో విచారించాలంటూ (లంచ్ మోషన్) పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడ గ్రామంలోని సర్వే నం.18/ఇలో 12640 చదరపు గజాల స్థలంలో నిర్మాణాలు ఎఫ్‌టీఎల్‌లో ఉన్నాయంటూ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేతలు చేపట్టారన్నారు. హైడ్రా తరఫు న్యాయవాది కటిక రవీందర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. హైడ్రా అధికారులు అక్కడ విచారించిన తరువాతే చర్యలు చేపట్టారన్నారు. జీహెచ్‌ఎంసీ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. అనుమతుల్లేకుండా పిటిషనర్లు నిర్మాణాలు చేపట్టారన్నారు. వాదనలను విన్న న్యాయమూర్తి.. నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు. నోటీసులు ఇచ్చామని న్యాయవాది చెప్పగా.. 24 గంటలే సమయం ఇస్తారా అంటూ న్యాయమూర్తి నిలదీశారు. కనీసం బాధితుల వివరణ తీసుకోకుండా కూల్చివేతలు ఎలా చేపడతారని అన్నారు. ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారా అని ప్రశ్నించారు. తాజాగా నోటీసులు జారీ చేసి పిటిషనర్ల వివరణ తీసుకున్నాక.. చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అనుమతుల్లేకుండా పిటిషనర్లు ప్రహరీ సహా ఏవైనా నిర్మాణాలు చేపట్టినట్లయితే వాటిని జీహెచ్‌ఎంసీ కూల్చివేయవచ్చని పేర్కొంటూ పిటిషన్‌పై విచారణను మూసివేశారు. హైకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో హైడ్రా కమిషనర్ వివరణ ఇచ్చారు.

## సమస్యల పరిష్కారం కోసం వస్తారు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన పలు అంశాలను ప్రస్తావించారు. ముంబైలో గత 25 ఏళ్లుగా మార్పులు వచ్చినప్పటికీ ఇప్పటికీ ఉద్యోగావకాశాలు లేవనే అభద్రతా భావంతో ప్రజలు ఉన్నారని రాజ్ ఠాక్రే చెప్పారు. యువకులకు చేసేందుకు పని లేదని, ఇదే సమయంలో రాష్ట్రం బయట నుంచి వచ్చిన వారికి ఉద్యోగావకావశాలు లభిస్తున్నాయని అన్నారు. కార్మికుల నుంచి రైతులు, పేదల వరకు చుక్కలనంటుతున్న ధరలతో కుదేలవుతున్నారని అన్నారు. ఇలాంటి సందర్భాల్లోనూ, ఇతర సమస్యలు వచ్చినప్పుడు ప్రజలకు మహారాష్ట్ర నవనిర్మాణ సేవ గుర్తొస్తుందని, కానీ ఎన్నికల్లో ఓటింగ్ సమయంలో మాత్రం పార్టీని విస్మరిస్తున్నారని అన్నారు. ÷హారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ఇప్పటికీ తాము విశ్లేషించు కుంటున్నామని, త్వరలోనే పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కార్యకర్తలకు దిశానిర్దేశర చేస్తామని చెప్పారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 125 మంది అభ్యర్థులను ఎంఎన్ఎస్ పోటీకి దింపింది. అయితే ఒక్క సీటు కూడా పార్టీ గెలుచుకోలేదు. 1.55 శాతం ఓటింగ్ షేర్ రాబట్టుకుంది. మహిం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రాజ్ ఠాక్రే కుమారుడు అమిత్ తొలిసారి ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ కేవలం మూడో స్థానంలో నిలిచాడు. ఎన్నికల ఫలితాలు నమ్మశక్యంగా లేవని రాజ్ ఠాక్రే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎంఎన్ఎస్ 2009 అసెంబ్లీ ఎన్నికల్లో 13 సీట్లు గెలుచుకుంది. 2014, 2019 అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం ఒక్కో స్థానం దక్కించుకుంది. ఈసారి ఖాతా కూడా తెరవలేదు.

## రైతులకు కేంద్రం శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

పొడిగించాలని కేంద్ర కేబినెట్ తీర్మానం చేసింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ బుధవారం న్యూఢిల్లీలో సమావేశమైంది. ఈ భేటీలో కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆవన్నీ రైతుల సంక్షేమం కోసమే కేంద్ర కేబినెట్ ఈ నిర్ణయాలు తీసుకుంది. కేంద్ర క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పంటల బీమా పథకమైన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను మరింతగా మెరుగుపరచాలని నిర్ణయించారు. ఈ పథకం రైతుల జీవితాల్లో గణనీయమైన మార్పు తెచ్చిందన్న కేంద్రం.. కేటాయింపులను రూ.69,515 కోట్లకు పెంచుతూ ఆమోదం తెలిపింది. దీంతో రైతుల పంటలకు మరింత రక్షణ లభించడంతో పాటు నష్టాల పట్ల ఆందోళన తగ్గనుంది. అలాగే, 50 కిలోల డీఏపీ ఎరువుల బస్తాను రూ.1,350 చొప్పున రైతులకు అందజేసేందుకు రూ.3,850 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని పొడిగిస్తున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో నిర్వహించిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నారు. 2025లో తొలి క్యాబినెట్ భేటీని ప్రధాని నరేంద్ర మోదీ రైతులకు అంకితం చేశారన్న అశ్వినీ వైష్ణవ్.. రైతుల సంక్షేమం గురించి ఈ భేటీలో చర్చ జరిగిందన్నారు. రెండు పంటల బీమా పథకాలను కేంద్రం 2025-26 వరకు పొడిగించినట్లు తెలిపారు.

వీటిని 15వ ఆర్థిక సంఘం కాలానికనుగుణంగా పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ పథకాలకు 2020-21 నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు రూ.66,550 కోట్లు కేటాయించగా.. దాన్ని 2021-22 నుంచి 2025-26 ఆర్థిక సంవత్సరాలకు గాను రూ.69,515.71 కోట్లకు పెంచారు. ఈ పంటల బీమా పథకాల అమలులో సాంకేతికతను వినియోగించేందుకు రూ.824.77 కోట్ల కార్పస్‌తో ప్రత్యేక నిధి ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. ఈ టెక్నాలజీ వినియోగంతో పంట నష్టం అంచనాలను త్వరగా తెలుసుకోవడంతో పాటు క్లెయిమ్ సెటిల్‌మెంట్, వివాదాలను తగ్గించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. క్యాబినెట్ నిర్ణయాలపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. 'రైతుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉన్న ప్రభుత్వం మాది. దేశానికి అన్నం పెట్టేందుకు శ్రమించే మన రైతులు గర్వకారణం. 2025 మొదటి క్యాబినెట్ భేటీని రైతుల శ్రేయస్సు కోసం అంకితం చేశాం. వారి విషయంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నందుకు ఆనందంగా ఉంది' అని పేర్కొన్నారు. కొత్త సంవత్సరం ప్రారంభమైన తొలి రోజు భేటీ అయిన.. ఈ తొలి కేబినెట్‌ను రైతులకు అంకితం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందని చెప్పారు. ఇక ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద దేశవ్యాప్తంగా నాలుగు కోట్ల మంది రైతులు లబ్ధి పొందుతున్నారని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. డీఏపీ ఎరువులపై అదనపు భారాన్ని భరించాలని కేంద్రం నిర్ణయించిందని సోదాహరణగా ఆయన వివరించారు. 2014లో ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టారు. నాటి నుంచి గతేడాది వరకు.. అంటే 2024 చివరి వరకు.. ఎరువుల సబ్సీడీ కింద రూ. 11.9 లక్షల కోట్లను కేంద్రం ఖర్చు చేసింది. అదే విధంగా 2024లో ముచ్చటగా మూడోసారి కేంద్రంలో మోదీ ప్రభుత్వం కొలువు తీరింది. ఆ క్రమంలో రైతుల కోసం రూ. 6 లక్షల కోట్ల విలువైన 23 కీలక నిర్ణయాలను కేంద్రం తీసుకుంది.

## నేటి నుంచి టీజీ టెట్-2024 పరీక్ష

(మొదటి పేజీ తరువాయి)

సెషన్ 1 ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, సెషన్ -2 మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. పేపర్-1 పరీక్షలను జనవరి 8, 9, 10, 18 తేదీల్లో నిర్వహించనున్నారు. పేపర్ -2 పరీక్షలను జనవరి 2, 5, 11, 12, 19, 20వ తేదీల్లో నిర్వహించ నున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం సెషన్‌కు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 7.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం సెషన్‌కు హాజరయ్యే వారిని మ. 12.30 గంటల నుంచి అనుమతించనున్నారు. ఇక పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రం గేట్లను క్లోజ్ చేయనున్నారు. అంటే ఉదయం సెషన్‌లో ఉ. 8.45కు, మధ్యాహ్నం సెషన్‌లో 1.45 గంటలకు గేట్లను మూసివేయనున్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్‌తో పాటు బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్, గుర్తింపు కార్డు(ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్, పాన్ కార్డు, ఓటర్ ఐడీ) తీసుకెళ్లాలి. స్మార్ట్ వాచీలతో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు.

## అమెరికాలో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌లో విషాదం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాణాలు కోల్పోయారు. 30 మంది గాయపడ్డారు. వేకువజామున 3.15 సమయంలో ఈ ప్రమాదం జరిగింది. న్యూ ఓర్లియన్స్?లోని బోర్బన్ స్ట్రీట్, ఇబర్ విల్లీ నైట్ లైఫ్ కల్చర్?కు ఫేమస్. న్యూ ఇయర్ కావడంతో ఈ ఏరియాలో క్రౌడ్ మరింత పెరిగింది. హై స్పీడ్‌తో దూసుకొచ్చిన మినీ ట్రక్ ఆ జనంపైకి దూసుకెళ్లడంతో ఆ ప్రాంతమంతా ఆర్తనాదాలతో శోకసంద్రంలో మునిగిపోయింది.

అంతేకాదు.. ఈ ప్రమాదానికి కారణమైన ఆ ట్రక్ డ్రైవర్ కాల్పులు జరిపినట్టు కూడా తెలిసింది. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ వాహనం కారు కాదని ట్రక్ అని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించారు. ఈ దుర్ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పోలీసు కార్లు, అంబులెన్స్?లతో ఆ ప్రాంతం కనిపించింది.

ఈ ఘటన జరిగిన సమయంలో ఆ ప్రాంతంలో వందలాది మంది న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ చేసుకుంటున్నట్లు అక్కడున్న వారు తెలిపారు. ఎమ్జన్సీ టీమ్స్ తక్షణమే స్పందించి ట్రాఫిక్ క్లియర్ చేశాయి.


## న్యూ ఇయర్ వేడుకల్లో
# భారీగా ఆన్‌లైన్ బిజినెస్

**భారీగా ఆర్డర్ చేసిన కండోమ్స్..లో దుస్తులు**

**ఫుడ్‌కు యధావిధిగానే పెరగిన డిమాండ్**

న్యూఢిల్లీ, జనవరి 1(వార్త వేదిక సూర్య): భారత్ సహా ప్రపంచ దేశాలన్నీ 2025 సంవత్సరానికి ఆహ్వానం పలికాయి. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా భారత్‌లో ఏ వస్తువుల ఎక్కువగా ఆర్డర్ చేశారో తెలుసుకోవాలని చాలా మందికి ఆసక్తి ఉంటుంది. కొందరు ఫుడ్ ఆర్డరిస్తే, కొందరు డ్రింక్స్ పెడుతుంటారు. డిసెంబర్ 31న భారతీయులు ఎక్కువగా ఆర్డర్ చేసిన ఐటమ్స వివరాలను ప్రముఖ ఈ కామర్స్ దిగ్గజాలు బ్లింకిట్, స్విగ్గీ, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ షేర్ చేశాయి. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా అత్యంత ప్రజాదరణ పొందిన వస్తువుల వివరాలను నెటిజన్లతో షేర్ చేసుకున్నారు. ఊహించినట్లగానే కొత్త సంవత్సరంలో పార్టీలు బాగా జరిగాయి. దేశవ్యాప్తంగా ప్రజలు స్నాక్స్ ఎక్కువ బుక్ చేసుకున్నారు. రాత్రి 8 గంటల వరకే బ్లింకిట్‌లో 2.3 లక్షల ఆలూ భుజియా ప్యాకెట్లు డెలివరీ అయ్యాయి. స్విగ్గీ ఇన్‌స్టామార్ట్‌లో సైతం గత రాత్రి 7.30 గంటలకే నిమిషానికి 853 చిప్స్ ఆర్డర్‌లు వచ్చాయి. స్విగ్గీ ఇన్‌స్టామార్ట్‌లో అత్యధిక బుకింగ్స్ పాలు, చిప్స్, చాక్లెట్, ద్రాక్ష, పన్నీర్ ఐటమ్స్ ఉన్నాయని వెల్లడించింది. కూల్ డ్రింక్స్, ఐస్ క్యూబ్స్ కూడా భారీగా ఆర్డర్ చేశారు. మంగళవారం రాత్రి 8 గంటల వరకే బ్లింకిట్ ద్వారా డెలివరీ 6,834 ఐస్ క్యూబ్స్ ప్యాకెట్లు, అదే సమయానికి బిగ్ బాస్కెట్‌లో ఐస్ క్యూబ్‌ల ఆర్డర్‌లు 1290 శాతం పెరిగాయి. 7:41 గంటల సమయంలో 119 కిలోలు ఐస్ క్యూబ్స్ డెలివరీ అయ్యాయని స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ ట్వీట్ చేసింది. బిగ్‌బాస్కెట్‌లో నాన్ ఆల్కహాలిక్ డ్రింక్స్ విక్రయాలు 552 శాతం పెరిగాయి. డిస్పోజబుల్ కప్పులు, ప్లేట్‌ల ఆర్డర్స్ సైతం 325 శాతం పెరిగాయి. సోడా, మాక్‌టెయిల్ విక్రయాలు సైతం 200 శాతం పెరిగాయి. న్యూ ఇయర్ సందర్భంగా

అత్యధిక విక్రయాలు జరిగిన మరో ఐటమ్ కండోమ్స్. డిసెంబర్ 31 మధ్యాహ్నం వరకే స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ 4,779 ప్యాక్‌ల కండోమ్స్ డెలివరీ చేసింది. సాయంత్రం




తరువాత నిరోధ్‌ల విక్రయాలు మరింత పెరిగాయి. బ్లింకిట్‌లో సైతం కండోమ్ అమ్మకాలు భారీగా పెరిగాయి.

1.2 లక్షల కండోమ్‌ల ప్యాకెట్లు డెలివరీ చేశామని వెల్లడించారు. లో దుస్తులు సైతం కొందరు ఆర్డర్ పెట్టడం విశేషం.నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కస్టమర్ కళ్లకు గంతలు కట్టి, చేతికి సంకెళ్లు కావాలని ఆర్డర్ చేసినట్లు స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ ట్వీట్ చేసింది. వీటితో పాటు గతంలో ఎన్నడూ లేనంతగా కూల్ డ్రింక్స్, చిప్స్ విక్రయాలు పెరిగాయంటే ఎక్కువగా ఇంట్లో కుటుంబసభ్యులతో న్యూ ఇయర్ జరుపుకు న్నారని ఈకామర్స్ దిగ్గజాలు చెబుతున్నారు.

## 'నాపై కేసు పెడితే.. రేవంత్‌పై కూడా కేసు పెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం చూస్తోంది. నాపై ఇది ఆరో ప్రయత్నం.. రేవంత్‌కు ఏమీ దొరకటం లేదు' అంటూ సెటైర్ విసిరారు. రూ. 600 కోట్ల సంగతి అటుంచితే.. ఒక్క పైసా కూడా అవినీతి లేదన్నారు.జడ్జి అడిగే ప్రశ్నలకు ఏజీ దగ్గర సమాధానం లేదన్నారు. రేసు కావాలని తాను నిర్ణయం తీసుకున్నాని.. వద్దనేది రేవంత్ నిర్ణయమన్నారు. ఇద్దరి నిర్ణయాలపై క్యాబినెట్‌లో చర్చ జరగలేదన్నారు. ' నాపై కేసు పెడితే.. రేవంత్‌పై కూడా కేసు పెట్టాలి. రేవంత్ రెడ్డి.. ఒక ముఖ్యమంత్రినా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌కు ఎదురయ్యే చిన్న, చిన్న అడ్డంకులను అధిగమించి లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం, దేశ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ 27న భారీ బహిరంగ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏడాది మెదటి హాఫ్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు. తర్వాత గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి కమిటీలు పూర్తి చేస్తామన్నారు. పార్టీ అధ్యక్షుడి ఎన్నికకు.. వచ్చే అక్టోబర్ వరకు సమయముందని తెలిపారు. పార్టీ నేతలకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చూపిస్తామని స్పష్టం చేశారు. రైతుబరోసాతో రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తిరుగుబాటు రాబోతోందన్నారు. రైతుభరోసా కొందరికికే ఇచ్చే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. రైతులకు సెల్ఫ్ డిక్లరేషన్ ఎందుకు అని ప్రశ్నించారు. బ్యాంకులను ముంచేటోళ్ళకే సెల్ఫ్ డిక్లరేషన్ లేదన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజిస్ట్రేషన్లు ఇవ్వాలని రేవంత్‌కు లేదని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వమే కోర్టులో కేసులు వేయిస్తోందన్నారు. ఉద్యోగస్తులు, పాన్ కార్డ్ ఉన్నవాళ్ళకు రైతుభరోసా ఎగ్గొట్టే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ÷ూగా.. ఫార్ములా ఈరేస్ కేసుకు సంబంధించి కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసిన విషయం తెలిసిందే. ఆ తీర్పు వెలువడే వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దని హైకోర్టు స్పష్టం చేసింది. ఫార్ములా ఈ రేసు కేసుకు సంబంధించి ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్.. హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. నిన్న (డిసెంబర్ 31) విచారణ జరిపిన హైకోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది. మరోవైపు ఈకేసు సంబంధించి హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి రేపు (జనవరి 2) ఈడీ ముందుకు విచారణకు హాజరుకానున్నారు. అలాగే జనవరి 3 ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ హాజరవుతారు. వీరిద్దరి విచారణ మీద ఈనెల 7 కేటీఆర్ ఈడీ విచారణకు హాజరుకావాలా వద్దే అనేదానిపై నిర్ణయానికి వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## అదానీతో విద్యుత్ ఒప్పందం రద్దు

(మొదటి పేజీ తరువాయి)

డిస్ట్రిబ్యూషన్ కార్పోరేషన్ (టిఎఎన్‌జిఇడిసిఒ) చేసుకున్న ఒప్పందాన్ని స్టాలిన్ ప్రభుత్వం రద్దు చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అధిక ధరలను కోట్ చేశారని, అందుకే ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు ఆ వర్గాలు వెల్లడించాయి.కేంద్ర ప్రభుత్వ పథకం కింద 2023 ఆగస్టులో నాలుగు ప్యాకేజీలుగా టెండర్లు జరిగాయి. చెన్నై సహా ఎనిమిది జిల్లాలను కవర్ చేసే టెండర్‌లో ప్యాకేజీ 1కి కి అదానీ సంస్థ 82 లక్షలకు పైగా స్మార్ట్ మీటర్లను పంపిణీ చేసేందుకు ఒప్పందం కుదిరినట్లు ఆ వర్గాలు తెలిపాయి. అదానీ సంస్థ కోట్ చేసిన ధర అధికంగా ఉన్నందున డిసెంబర్ 27, 2024న టెండర్‌ను రద్దు చేసినట్లు వెల్లడించాయి. మరో మూడు ప్యాకేజీల టెండర్లను కూడా రద్దు చేశామని తెలిపింది. మరోసారి టెండర్లను ఆహ్వానించే అవకాశం ఉందని పేర్కొన్నాయి.2020-2024 మధ్య లాభదాయకమైన సౌర విద్యుత్ కాంట్రాక్టులను దక్కించుకోవడం కోసం అదానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తులకు రూ.2029 కోట్ల ముడుపులు ముట్టజెప్పడం లేదా ఇస్తానని వాగ్దానం చేయడం వంటి చేశారని అమెరికా న్యాయశాఖ అక్కడి కోర్టుకు తెలియజేసింది. సెకీతో విద్యుత్ సరఫరా ఒప్పందాలు కుదుర్చుకునేలా ఆ వ్యక్తులు పలు రాష్టాల్ర విద్యుత్ పంపిణీ కంపెనీలను ఒప్పించారు. ఆ విధంగా కొన్ని రాష్ట్ర విద్యుత్ కంపెనీలు సెకీతో ఒప్పందం కుదుర్చుకు న్నాయి. 2021 జులై, 2022 ఫిబ్రవరి మధ్య కాలంలో ఒరిస్సా, జమ్ము కాశ్మీర్, తమిళనాడు, చత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్టాల్ర విద్యుత్ పంపిణీ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. ఇందుకు సంబంధించి 54 పేజీల నేరాభియోగ పత్రాన్ని న్యాయవాదులు కోర్టులో దాఖలు చేసినట్లు అమెరికా పత్రిక ఁనాన్సియల్ టైమ్స్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆ అభియోగ పత్రంలోని వివరాలను ప్రముఖ అమెరికన్ పత్రిక ఁనాన్షియల్ టైమ్స్ వెల్లడించడంతో ఈ భాగోతం బయటపడింది. నేరాభియోగ పత్రంలో కేటగిరీల వారీగా, వ్యక్తుల వారీగా ఎవరికి ఎంతెంత ముడుపులు ముట్టజెప్పడం లేదా హామీ ఇవ్వడమో చేశారని స్పష్టంగా పేర్కొనడం జరిగింది.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY







# సీపీఎం పార్టీ జెండాను ఆవిష్కరించిన సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

**గండిపేట్, (వార్త వేదిక సూర్య) :** సిపిఎం పార్టీ జెండా ప్రపంచవ్యాప్తంగా అన్ని వర్గాల శ్రేయస్సు కోసం, అభివృద్ధి కోసం పాటుపడుతూ పనిచేస్తుందని సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. రాజేంద్రనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో అరాంఘర్ చౌరస్తాలో మండల కమిటీ సభ్యులు కాళే రాజు అధ్యక్షతన సిపిఎం పార్టీ నూతన జెండాను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల యాదయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం ముద్దు ముద్దు పేర్లతో దేశ సంపదను మొత్తం బడా పెట్టుబడిదారులకు తాకట్టు పెడుతుందన్నారు.

విద్య, ఉపాధి, వైద్యం, పేద ప్రజల నిర్మూలనను గాలికి వదిలేసిందన్నారు. కులము, మతము పేరుతో దేశానికి ప్రజల మధ్య చిచ్చు పెడుతుందన్నారు. దీంతో పాటు గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వ ఆధీనంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో ఎకరాల కొద్ది భూమి కబ్జాకు గురి కావడం జరిగిందని గుర్తు చేశారు. బస్తీల్లో, కాలనీలలో ప్రభుత్వం కేటాయించిన ఇండ్ల స్థలాల మధ్య ఉన్నటువంటి స్థలాలు కబ్జాకు గురయ్యాయని, ఆ భూమిని ప్రస్తుతం ఉన్నటువంటి ప్రభుత్వం కాపాడాలన్నారు. గతంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల పోరాటాలు చేసిన సందర్భంలో కేసులు పెట్టి లోపల వేయడం జరిగిందన్నారు. అయినా సిపిఎం ముందుండి పోరాడుతుందన్నారు. అందరూ పోరాటాలలో పాల్గొనాలన్నారు. మీకందరికీ నిరంతరం సిపిఎం పార్టీ అండగా ఉంటుందని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్రకుమార్, మండల కమిటీ సభ్యులు ఎస్ రామ్మోహన్రావు, ఎన్ జంగయ్య, బచ్చలకూర స్వామి, భాస్కర్, అరంఘర్ చౌరస్తా ఆటో ట్రాన్స్ పోర్ట్ యూనియన్ అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, జాంగిర్, శివ నాయక్, శ్రీనివాస్, యాదగిరి, అనిల్, దేవర, నరసింహ, సలీం యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఏసిపి కృష్ణయ్య

**ఎల్ బి నగర్, 01జనవరి, (వార్త వేదిక సూర్య):** సమాజంలో ఆర్థికంగా, బలంగా వున్నవారు ఎల్.వి సేవా వేదిక చైర్మన్ ఎల్ వి కుమార్‌ను ఆదర్శంగా తీసుకొని తమ వంతుగా సేవా కార్యక్రమాలు చేయాలనీ ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య అన్నారు.

నూతన సంవత్సరం సందర్భంగా ఎల్బీనగర్, కొత్తపేట, సరూర్ నగర్ ప్రాంతాల్లో ఆదరణ లేక చలికి గజగజ వణుకుతూ పుట్ పాత్ లపై నిరాశ్రాయులై పడుకున్న అబాగ్యులకు, అనాధలకు ఎల్వి సేవా వేదిక చైర్మన్ ఎల్వి కుమార్ ఆధ్వర్యంలో ఉన్ని దుప్పట్లు అయన పంపిణి చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్బంగా ప్రజలంతా వినోదాల్లో ఉంటే ఎల్వి సేవా వేదిక ఆధ్వర్యంలో దుప్పట్లు పంచడం గొప్ప విషయమన్నారు. ఎల్వి కుమార్ మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా ఎల్వి సేవా వేదిక ఆధ్వర్యంలో మా మిత్రులతో కలసి డిసెంబర్ 31 అర్ధరాత్రి నుండి జనవరి 1 ఉదయం వరకు పుట్ పాత్ లపై నిద్రిస్తున్న అబాగ్యులకు దుప్పట్లు పంపిణి చేస్తున్నామని తెలిపారు.

ఈకార్యక్రమంలో సరూర్ నగర్ ఎస్ఐ మారయ్య, కొత్తపేట ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు మదూరి శ్రీనివాస్, సత్తయ్య, ప్రభాకర్, శ్రీనివాస్, ఆంజనేయులు, చంద్రకాంత్, శ్రీనివాస్, శైవక్షేత్రం



సభ్యులు కోటేశ్వరరావు, ప్రసాద్, సాయి, సరిత, శ్రీనివాస్, శ్రీరంగం వెంకటేస్వర్లు తదితరులు పాల్గొన్నారు.


# శ్రీ సత్య దేవా సహిత అయ్యప్ప దేవాలయంలో మహా పడిపూజ

## కలియుగంలో అవతరించిన దేవదేవుడు అయ్యప్ప స్వామి

## స్వామివారికి కన్నెస్వామి అంటే అయ్యప్ప స్వామికి ఎంతో ప్రీతి ప్రదాయకం

**చౌటుప్పల్, జనవరి 1 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో బుధవారం అయ్యప్ప పదునెట్టంబడి మహ పడిపూజన మరియు అన్నప్రసాద వితరణ గుండెబోయిన వెంకటేష్ యాదవ్ గురుస్వామి – లావణ్య కుటుంబ సభ్యులు మరియు నిమ్మల నరసింహ గౌడ్ అందాలు దంపతులు నిర్వహించారు ఈ మహా పడిపూజను బొబ్బిళ్ళ మురళి గురుస్వామి గారి కరకమలములచేత నిర్వహించారు ఈ సందర్భంగా బొబ్బిళ్ళ మురళి గురుస్వామి గారు మాట్లాడుతూ మహిషి అనే రాక్షసిని చంపటానికే హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి కలియుగంలో అవతరించినాడు

శరణం అయ్యప్ప అని నామస్మరణ చేస్తే అయ్యప్ప అనుగ్రహం ఎల్లప్పుడూ మనకు మన కుటుంబానికి ఉంటుంది మొదటిసారి అయ్యప్ప మాలధారణ చేసిన స్వాములను కన్నె స్వామి అంటారు కన్నె స్వామిలు అంటే స్వామివారికి ఎంతో ప్రీతి పధాయకం అయ్యప్ప స్వామి నిత్య బ్రహ్మచారి కలియుగంలో అవతరించిన దేవదేవుడు మాలిక పురోత్తమ్మకు మాట ఇచ్చిన ప్రకారం నా దర్శనానికి కన్నె స్వాములు రానప్పుడు పెళ్లి చేసుకుంటానని వరం ఇచ్చినాడు ప్రతి సంవత్సరం శబరిమలలో పెండ్లికి సంబంధించిన ఘట్టం ఊరేగింపుగా అంబారిపై మాలికాపురోత్తమ అమ్మవారిని శరణు గుత్తి వరకు తీసుకువెళ్లి ఈ సంవత్సరం కన్నెస్వాములు నా దర్శనానికి వచ్చినారని చూపిస్తారు తర్వాత స్వామివారి పదునెట్టంబడి వద్ద పందల రాజ వంశానికి చెందినవారు మాలిక పురోత్తమ అమ్మవారీ వంశానికి చెందినవారికి వివాహానికి



సంబంధించిన అంశం చర్చిస్తారు ఆ సమయంలో ఏనుగు ఏడుస్తూ ఉంటే కంటి నుండి నీటి బొట్టులు కారుతాయి ఆ సమయంలో దర్శనానికి వెళ్లిన భక్తులు చూస్తారు అన్నారు

పదునెట్టాంబడికి మహా పడిపూజ చేసిన గుండబోయిన వెంకటేశ్ యాదవ్ గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప అనుగ్రహం లేనిదే శబరి మలయాత్ర నాకు సాధ్యం కాలేదు అన్నారు ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు

ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు కామిశెట్టి భాస్కర్ గుప్తా గురు స్వామి గురుస్వామి గురుస్వామి గురుస్వాములు దేవాలయం





ఉపాధ్యక్షులు తుర్పటి శంకర్ గురుస్వామి ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురు స్వాములు దేవలపల్లి గోవర్ధన్ రెడ్డి అంతటి రాము గౌడ్ సుక్క సుదర్శన్ ఎలుగుబెల్లి అనిల్ కుమార్ పెద్దగోని రమేష్ గౌడ్ కుంటల శశికాంత్ బోరెం రాజశేఖర్ రెడ్డి గుండెబోయిన అంజయ్య యాదవ్ బోరెం దయాకర్ రెడ్డి కందుల యాదయ్య పాశం కృష్ణ పాలమకుల అశోక్ రాందాస్ దోర్నాల పాండు కదారి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై కార్మికులకు పెంచిన రేట్ల జీవో విడుదల చేయాలి

## - సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి

**చౌటుప్పల్, జనవరి 1 (వార్త వేదిక సూర్య):** సివిల్ సప్లై కార్మికులకు పెంచిన రేట్ల జీవో ను వెంటనే విడుదల చేయాలని సిపిఐ చౌటుప్పల్ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో గోదాం ముందు హమాలీ కార్మికులు బుధవారం నిరవధిక సమ్మె నిర్వహించారు. హమాలీ కార్మికుల సమ్మెకు సిపిఐ, ఏఐటియుసి లు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతూ 2024 ఆగస్టు నెలలో సివిల్ సప్లై హమాలీలు రాష్ట్ర కమిషనర్ తో కుదిరిన రేట్ల




ఒప్పందం జీవోను విడుదల చేయాలని, అదేవిధంగా క్వింటాలుకు 26 రూపాయల నుండి 29 రూపాయలకు పెరిగిన రేట్లు 2024 జనవరి నెల నుండి అమలు చేస్తూ ఏరియర్స్ తో కల్పి చెల్లించాలని, హమాలి కార్మికులకు, స్వీపర్లకు 10 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం అమలు చేయాలని, ప్రతి సంవత్సరం బోనస్ ప్రకటించాలని, ప్రతి హమాలి కార్మికుని కుటుంబానికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్, సివిల్ సప్లై హమాలి కార్మికులు పి శంకరయ్య, కే సైదులు, ఏ నరేష్, కే ఈశ్వర్, బి లింగస్వామి, కే మల్లయ్య, కే శ్రీకాంత్, పి లింగస్వామి, కే నరసింహ, కె వెంకటయ్య, బి యాదయ్య స్వామి, ఏ బాబు, శంకరయ్య, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల సాధన సభను విజయవంతం చేయాలి

## మాజీ సర్పంచ్‌ల సంఘం జేఏసీ అధ్యక్షుడు యాదయ్య గౌడ్

**చౌటుప్పల్, జనవరి 1 (వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 3వ తేదీన హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే బీసీ రిజర్వేషన్ల సాధన సభను విజయవంతం చేయాలని కోరుతూ రూపొందించిన వాల్ పోస్టర్ ను చౌటుప్పల్ మార్కెట్ యార్డులో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ మాజీ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాదయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపుమేరకు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు వెంటనే ప్రకటించి ఎన్నికలు నిర్వహించాలని, తెలంగాణ రాష్ట్రంలో 55 శాతం ఉన్న బీసీ వర్గాలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, సిద్దగొని శ్రీనివాస్ గౌడ్, సుర్వి లింగస్వామి, సుర్వి వినోద్ గౌడ్, కారింగ రాములు గౌడ్, మర్రి మహేందర్ యాదవ్, గంగాదేవి రమేష్ బాబు, నారీ బాలరాజు, కవిడ నరసింహ తదితరులు పాల్గొన్నారు.








# ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బీజేఎంసీ నాయకులు

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సహకారంతో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ ను మరింత అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందని కార్పోరేషన్ కు చెందిన పలువురు ప్రముఖులు అభిప్రాయం వ్యక్తం చేశారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను బీజేఎంసీ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహేందర్ గౌడ్, సురేష్ గౌడ్, పాపయ్య యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ నేతృత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందడం ఖాయమని మణికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్ కే.రామకృష్ణారెడ్డి



ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని ఆయన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి ప్రకాష్‌గౌడ్ చూపుతున్న చొరవ మరువలేనిదని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుదోళ్ళ శ్రీరాములు, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, పార్టీ నాయకులు శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గుడి మల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మెన్‌గా నియమితులైన మాజీ ఎంపీపీ తలారి మల్లేష్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా..

## - హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి

**ఎల్‌బి నగర్, 01జనవరి, వార్త వేదిక సూర్య:** కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి అన్నారు. డివిజన్లోని భూలక్ష్మినగర్ సంక్షేమ సంఘం వారు రూపొందించిన నూతన




సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కాలనీ వాసులందరూ కలిసికట్టుగా ఉంటూ ప్రతి సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణతో పాటు ప్రతి పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కాలనీ కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి, కాలనీ ప్రధాన కార్యదర్శి రవికిరణ్, ఉపాధ్యక్షులు శ్రీధర్, కార్యదర్శి సామ దామోదర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు విజయ రంగి, సభ్యులు విద్యాలత, నాలిని కిరణ్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


# నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి అన్నారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని కార్పొరేషన్ హైదర్ షాకోట్ శాంతినగర్ కాలనీ వాసులతో కలిసి నూతన సంవత్సర వేడుకల్లో డిప్యూటీ మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్కు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.



# ఇరుముడి కట్టుకొని శబరికి బయలుదేరిన స్వాములు

## మహాపాదయాత్రగా బయల్దేరుతున్న కాసం సంపత్ మరియు దీక్షాపరులు.

**గుండాల డిసెంబర్ 01 బుధవారం వార్త వేదిక సూర్య :** గుండాల మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప స్వాములు బుధవారం సుద్దాల గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో గురు స్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని శబరి యాత్రకు బయలుదేరి వెళ్లారు.

మొదలైన అయ్యప్పల సందడి ఎన్నెన్ని నామాలో అయ్యప్ప స్వామి ఎన్నెన్ని నియమాలో. శరణం అయ్యప్ప, కన్నిమూల గణ పతిని వేడుకొని స్వామి కార్తీక మాసంలో మాలలు వేసుకుంటిమి. హరిహరసుతునే శరణం అయ్యప్ప.. అంటూ మాలధారులు అయ్యప్పస్వామిని కొలవనున్నారు. తలపై ఇరుముడితో, మండల దీక్షతో శబరిమలకు లక్షలాది మంది భక్తులు సాగిపోయే కాలం మొదలైంది.యాదాద్రి జిల్లా నుంచి మహాపాదయాత్రలు మొదలయ్యాయి. దట్టమైన అరణ్యంలో... అంబరాన్ని చుంబించే పర్వతాల మీదుగా సాగే ఆ యాత్ర ఓ ఆధ్యాత్మిక ఘట్టం. శబరి మలలో జ్యోతి దర్శనం వరకు కనిపిస్తుంది.

అయ్యప్ప మాల దీక్ష స్వీకరిస్తున్న భక్తుల సంఖ్య ఏటా పెరుగుతున్నారు. జనవరి 14న మకరవిలక్కు, 19న అయ్యప్ప దేవాలయాన్ని మూసి వేస్తారు. మకరవిలక్కు దర్శనానికి ఎక్కువ సంఖ్యలో భక్తులు వెళ్తారు. మోక్ష మార్గానికి 18మెట్లు అయ్యప్ప స్వామి హరిహరసుతుడు, మణికంఠుడిగా పిలుస్తారు. అయ్యప్ప పూజా సంప్రదాయం అధికంగా దక్షిణ భారత దేశంలో కనబడుతుంది.ఈ కార్యక్రమంలో కాసం సంపత్ మరియు గురు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# డీజేఎఫ్ మహాసభను విజయవంతం చేయాలి

## -డిజెఎఫ్ మండల అధ్యక్షులు కడియం రవివర్మ



**అడ్డగూడూర్ జనవరి 1 (వార్త వేదిక సూర్య):** అడ్డగూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్(డి,జె,ఎఫ్)అడ్డగూడూరు మండల అధ్యక్షులు కడియం.రవివర్మ ఆధ్వర్యంలో జనవరి10న కరీంనగర్ లో జరిగే మహాసభ కరపత్రం ఆవిష్కరణ చేశారు.కడియం రవివర్మ మాట్లాడుతూ ప్రజాహితమే లక్ష్యంగా పనిచేసేవారంతా జర్నలిస్ట్ లేనని. అక్షర యోధులకు చిన్న పెద్ద తారతమ్యం లేదని చాటి చేప్పుతూ జర్నలిస్టుల హక్కుల సాధనే దెయ్యంగా ఏర్పడిన ప్రగతి శీల పాత్రికేయ ఐక్య కూటమే డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్(డి,జె,ఎఫ్) అని అన్నారు.

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ఉంటూ పనిచేసే చిన్న,పెద్ద పత్రికలతో పాటు యూట్యూబ్ న్యూస్ ఛానల్ డిజిటల్ వెబ్ మీడియాతో పాటు అన్ని రకాల మీడియాలో పనిచేసే అక్షర సైనికులు అందరికీ అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని ఆశయంతో డీ జే ఎఫ్ జాతీయ స్థాయిలో పోరాటం చేస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పనుమటి సైదులు, (న్యూస్ ఇండియా) బాలెంల కళ్యాణి దుర్గయ్య (ప్రజా సాక్షి) చింత సుధాకర్ (ప్రజా జ్యోతి), బాలెంల పరశురాములు(సత్యనిష్ట) నిర్మాల సందీప్( ప్రజా కలం), నిర్మాల వెంకటేశ్వర్లు( ప్రజా వాయిస్) తదితరులు పాల్గొన్నారు.

# ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం ఆగదు

## మాజీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు వలిగొండ యాదయ్య

**సంస్థాన్ నారాయణపురం, (వార్తా వేదిక సూర్య):** ఏ బి సి డి వర్గీకరణ యుద్ధానికి సిద్ధమై మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు హైదరాబాదులో జరిగే లక్ష డబ్బులు. 1000. గొంతులు ఒకటయ్యే తరణం ఆసన్నమైందని ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు వలిగొండ యాదయ్య అన్నారు

ఏబిసిడి వర్గీకరణ కోసం గత 30 ఏళ్లుగా సుదీర్ఘమైనటువంటి పోరాటం నిర్వహించి కేసులు జైలు, నిర్బంధాలు ఎన్ని పెట్టిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆవకుండా ముందుకు సాగుతుంది. కేవలం కొంతమంది వారి స్వార్ధ ప్రయోజనాల కోసం ఏబిసిడి కి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో కేసులు వేసి ఏబిసిడి వర్గీకరణకు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. నేడు భారతదేశంలో మాదిగ మాదిగ ఇతరేతలకు కులాలు సగౌరంగ మాదిగలం అని చెప్పుకునే స్థాయికి తీసుకువచ్చిన మందకృష్ణ మాదిగ పోరాటం ప్రపంచంలో ఒక మైలురాయిగా నిలిచిపోయిందని అన్నారు

తమ వాటా తమ హక్కు తమ బాధ్యతగా నిర్వహిస్తున్న మేము జనాభా ప్రాతిపదికన చూసినట్లయితే మాలలు తక్కువగా ఉండడంతో వారు ఏ బి సి డి వర్గీకరణ ఫలాలు అందజేయమని ఆందోళన చెందుతున్నారు. కానీ ఏబిసిడి వర్గీకరణ ద్వారా 59 ఉపకులాలకు చదువుకున్నటువంటి దళిత యువతి యువకులకు



అందరికీ ఉద్యోగ అవకాశం వస్తుందని తెలిపారు

వివిధ పార్టీ రాజకీయ నాయకులు మాదిగ మరియు మాదిగ ఇతరేతర ఉపకులాలను ఓట్ల కోసం వాడుకొని వదిలేసిన అనంతరం మళ్లీ ఎన్నికలప్పుడే దళిత వాడల్లో దళితులు గుర్తుకొస్తారు కానీ ఏబిసిడి వర్గీకరణకు ఏ ఒక్క రాజకీయ నాయకుడు స్పందించకపోవడం మా హక్కుల కోసం అసెంబ్లీలో కానీ పార్లమెంట్లో కానీ ప్రస్తావించకపోవడం దురదృష్టకరం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఏబిసిడి వర్గీకరణలకు కట్టుబడి ఉంటామని చెప్పడం జరిగింది కానీ నేడు అసెంబ్లీ సమావేశంలో జరుగుతున్న ఏబిసిడి వర్గీకరణ కోసం ఏమాత్రం స్పందించకపోవడం చాలా బాధాకరమని అన్నారు

ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశలు డప్పు సంకనేసుకుని తన గొంతులో ప్రాణం ఉన్నంత వరకు పాటలు పాడిన నా దళిత జాతి మాదిగ బిడ్డలకు నియోజకవర్గంలో కానీ రాష్ట్రంలో కానీ కథ ప్రభుత్వం కానీ నేటి ప్రభుత్వం గానీ కళాకారులకు ఉద్యోగం ఇవ్వడంలో చాలా దళిత బిడ్డలు మోసం పోయారు ఇది మోసం చేసింది.

కేవలం రాజకీయ నాయకులు మాత్రమే ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం గుర్తించి మా హక్కులను మా ఉద్యోగాలను ఏబిసిడి వర్గీకరణను వెంటనే అమలు చేసి దరిద్ర రేఖ కొద్దిగా ఉన్నటువంటి మాదిగ ప్రజలను మరియు ఇతర ఉపకులా లను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు.

# శ్రీరామ భక్త భజన మండలిలో ఘనంగా మహా పడిపూజ



**యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య):** స్థానిక ఆజాద్ రోడ్ నందు గల శ్రీ రామ భక్త భజన మండలి యందు అయ్యప్ప స్వామి మహపడి పూజ భక్తిశ్రద్ధలతో వంద లాదిమంది భక్తుల అయ్యప్ప స్వామి నినాదాల మధ్య ఘనంగా నిర్వహించారు. సాధు ఉపేందర్ గురుస్వామి ఆద్వర్యంలో జరిగిన మహాపడి పూజ కనుల పండుగగా జరిగింది. అయ్యప్ప స్వామి విగ్రహానికి పంచామృత అభిషేకం నిర్వహించి పూల దండలు పట్టు వస్త్రాలతో అలంకరించి భక్తి శ్రద్ధలతో భజనలు చేసి మంగళహారతి ఇచ్చి భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు.

ఈ పూజ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంషెట్టి వెంకటేశ్వర్లు కొల్లోజు సతీష్ పోల్కం అశోక్, దొంత లక్ష్మణ్ వంగరి లక్ష్మీ నారాయణ, కైరంకొండ వెంకటేష్, కాటరం భాస్కర్, బారెంకల గోపాల్, భువనగిరి భాస్కర్ పంతులు మరియు మహిళలు భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.







# భవిష్యత్తులో ఎలాంటి అవసరాలు ఉన్న సహకరిస్తా..

## గురుకుల విద్యార్థులకు ఇన్వేటర్ బహుమతిగా అందజేసిన బోడుప్పల్ కార్పొరేటర్ సీసా వెంకటేష్ గౌడ్

## కార్పొరేటర్‌ను ఘనంగా సన్మానించిన ప్రిన్సిపల్ అధ్యాపక బృందం

**మోటకొండూరు, వార్తా వేదిక సూర్య:** విద్యార్థులంతా స్థిరమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బోడుప్పల్ కార్పోరేటర్, సంపూర్ణ భూమి హెూమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి చైర్మన్, సీస వెంకటేష్ గౌడ్ అన్నారు యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని అనంతారంలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే బిసి రెసిడెన్షియల్ (ఎస్వోఈ)కి విద్యార్థుల అవసరాల రీత్యా ఇంవేటర్ నూతన సంవత్సర కానుకగా వారికి సొంత నిధులతో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులంతా స్థిరమైన లక్ష్యా లను ఏర్పాటు చేసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు విద్యతో దేనినైనా సాధించవచ్చు అని తెలిపారు గురుకులంలో విద్యుత్ సరఫరా లేని సమయంలో విద్యార్థులు చదువుకోవడానికి ఇబ్బంది పడుతున్న కారణంగా వారికి ఇన్వెటర్ అందజేయడం జరిగిందని తెలిపారు. భవిష్య త్తులో గురుకులంలో ఎలాంటి అవసరాలు ఉన్న తమ వంతు సహకారం అందిస్తానని నిర్వాహకులకు తెలిపారు. విద్యార్థులకు ఇన్వెటర్ అందజేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ కి జ్యోతిబాపూలే గురుకుల ప్రిన్సిపాల్ ,అధ్యాపక బృందం కృతజ్ఞతలు తెలిపి వారికి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో సంపూర్ణ హెూమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ నారాయణ గౌడ్,మారగొని రాజు గౌడ్ ,ప్రిన్సిపల్ మరియు కన్వీనర్ వీరమల్ల శ్రీనివాస్ గౌడ్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు







# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన నాయకులు

**భూదాన్ పోచంపల్లి ,జనవరి 1, (వార్త వేదిక సూర్య):** నూతన సంవత్సరం పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరా బాదులో బుధవారం భూధాన్ పోచంపల్లి మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు . నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, జిల్లా నాయకులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్ , ఏర్పుల శ్రీనివాస్, పలసం సతీష్, గుడిసె రవి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# ప్రభుత్వ విప్ ఐలయ్యకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు బుగ్గ నవీన్, బోడ నరేష్

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ని ఆలేరు మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బుగ్గ నవీన్, బోడ నరేష్ లు



మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ రైతుబాంధవుడు, ఒక రైతుగా రైతుల బాధలు తెలిసిన వ్యక్తిగా ఆలేరు ప్రాంతానికి సాగు నీరు అందించి రైతుల కళ్లల్లో ఆనందం నింపారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో ఉంచుకుని పార్టీ బలోపేతం దిశగా కృషి చేయాలని అయిలన్న సూచించారని అన్నారు.

# మాజీ ఎమ్మెల్యే చిరుమర్తికి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నేతలు

**రామన్నపేట:జనవరి 1 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు నూతన సంవత్సర శుభ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ను కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా నాయకులు ఎస్కే చాందు పుట్టినరోజు



సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్, బాబు పున్న వెంకటేశం, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం ,ఎస్కే చాంద్, నాయకులు కూనూరు ముత్తయ్య, కోళ్ల కిషన్, ఆవుల శ్రీధర్, బండ శ్రీనివాస్ రెడ్డి, గర్దాస్ విక్రమ్, పైల్ల ప్రతాపరెడ్డి, ముక్కామల నరేందర్, నల్ల సైదులు, కడారి శివ ,మేడి రాజు ,బెడిదే లింగస్వామి, కర్రె శ్రీనివాస్ ,పావిరాల నరసింహ, యాదయ్య, నితిన్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను:
వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాప్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## చాంద్ పాషా మరణం తీరని లోటు

**- సర్పంచుల ఫోరం మాజీ రాష్ట్ర అధ్యక్షులు. సుర్వి యాదయ్య గౌడ్**


సంస్థాన్ నారాయణపురం, (వార్త వేదిక సూర్య): మండలంలోని అల్లం దేవి చెరువు వెంకం బాయ్ తండా మమ్మదాబాద్ కొత్తగూడె గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గా 9 సంవత్సరాలు విధులు నిర్వహిస్తూ ఈరోజు సాయంత్రం 6 గంటలకు మరణించడం జరిగింది ఆయన మరణం మండలంలోని గ్రామాల ప్రజలకు తీరనిలోటు అని సర్పంచ్ లా ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ అన్నారు



గ్రామాల అభివృద్ధికి అనునిత్యం ప్రజలకు సేవలందించిన మహనీయులు చాంద్ పాషా వృత్తిరీత్యాఉద్యోగంలో తనకున్నటువంటి ఆలోచనతో గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అభివృద్ధికి సహకరించాలని అన్ని రాజకీయ పార్టీ నాయకులను యువజన సంఘాలను కలుపుకొని మనసున్న వ్యక్తి చాంద్ పాషా ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు నేరుగా ప్రజలకు అర్థమయ్యే విధంగా చెప్పి వారికి అండదండలుగా ఉండేవారు అందరిలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించి ఉత్తమ పంచాయతీ కార్యదర్శి గా ఎంపికైనారు మచ్చలేని మహా వ్యక్తి నేడు మన నుండి దూరమైనందుకు మనస్ఫూర్తిగా వారి ఆత్మ మనసు శాంతి చేకూరాలని ఆశిస్తున్నాను. ఇలాంటి ప్రేమ దయ గుణం ఉన్న వ్యక్తి భవిష్యత్తులో దొరకపోవడని అన్నారు

## అయ్యప్ప స్వామి ఆలయంలో నూతన సంవత్సర పూజలు

యాదాద్రి భువనగిరి బ్యూరో, (వార్త వేదిక సూర్య): శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శ్రీ ధర్మశాస్త్ర హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారికి అఖండనేయా భిషేకము మహా పడిపూజ కార్యక్రమాలను అత్యంత నేత్రపర్వంగా శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు నరేంద్ర శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. అఖండ నేయాభిషేకా నికి శెట్టి శ్రీకాంత్ సంధ్య దంపతులు దాతలుగా ఉన్నారు. పడిపూజ కార్యక్రమానికి టిపిసిసి డెలిగేట్ నెంబర్ తంగేళ్లపల్లి రవికుమార్, జైని మధుసూదన్ పద్మ, కందుల పోశయ్య తిరుమల, రామారావు కౌముది, సకిలం రాజేంద్రప్రసాద్ సంధ్యారాణి, ఎల్లా దిలీప్ రెడ్డి దీపిక, రామిడి జంగారెడ్డి





మాధవి, రామిడి కూచిరెడ్డి పల్లవి, కనుకల హనుమంత్ రెడ్డి లహరి, దంపతులు పడిపూజ దాతలుగా ఉన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ గురుస్వాములు దిండి సత్యం ప్రధాన కార్యదర్శి, కోశాధికారి శ్యాంసుందర్ ఘటాని, ఆర్గనైజింగ్ కార్యదర్శి చీకటిమల రాములు గురుస్వామి, ఉపాధ్యక్షులు ఎంపల్ల బుచ్చిరెడ్డి, చింత రవీందర్, జెయింట్ కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, అయ్యప్ప సేవర్థి కొడిత్యాల నాగరాజు, కార్యవర్గ సభ్యులు పోల శ్రీనివాస్, బచ్చు నరేందర్, మందడి జితేందర్ రెడ్డి, పోకల సోమన్న, జీడిగం లక్ష్మయ్య, సుగ్గుల చంద్రశేఖర్, ప్రభాకర్ చారి తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్

సంస్థాన్ నారాయణపురం, (వార్త వేదిక సూర్య): నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపిన మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్ మునుగోడు నియోజకవర్గంలో మైనార్టీ సమస్యల పైన ముఖ్యమంత్రి గారి దృష్టికి



తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరడం జరిగిందని రహీం షరీఫ్ తెలిపారు నియోజకవర్గంలో వోక్స్ బోర్డ్ భూములను ప్రభుత్వం పరిశీలించి అర్హులైన మైనార్టీ ముస్లిం తెగలకు ఇవ్వాలని కోరారు అర్హులైన మైనార్టీ వారికి ఇండ్ల స్థలాలు మరియు రేషన్ కార్డులు ప్రభుత్వ పథకాలు అందించి మా యొక్క జీవితాలను ఆదుకోవాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు శిథిల వ్యవస్థలో ఉన్న మసీదులకు పునర్నిర్మాణం కోసం ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించాలి మునుగోడు నియోజకవర్గంలోని మైనార్టీ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరుతూ మైనార్టీ విద్యార్థులు వేరే ప్రాంతాలలో వెళ్లి విద్యను అభ్యసించడం జరుగుతుందని కోరడం జరిగింది అన్నారు.





# ప్రశాంతంగా న్యూ ఇయర్ వేడుకలు

**- వేడుకలలో పాల్గొన్న కమిషనర్ సుధీర్ బాబు**

యాదాద్రి భువనగిరి బ్యూరో, (వార్త వేదిక సూర్య): 2025 నూతన సంవత్సర వేడుకల్లో రాచకొండ కమిషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపీఎస్ గారు కమిషనరేట్ పరిధిలోని సరూర్ నగర్, ఉప్పల్, పహాడి షరీఫ్, ఎల్బీనగర్, గూడూరు టోల్గేట్ వంటి ప్రాంతాల్లో స్వయంగా పాల్గొన్నారు. నూతన సంవత్సర వేడుకలు రాచకొండ కమిషనరేట్ వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిశాయి. ప్రజలు ఉల్లాసభరితంగా నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. కమిషనరేట్ పరిధిలో రాచకొండ కమిషనర్ శ్రీ సుధీర్ బాబు గారి ఆదేశాల మేరకు అధికారులు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల మరియు సివిల్, ట్రాఫిక్, షి టీమ్స్ వంటి అన్ని విభాగాల పోలీసు సిబ్బంది అవిశ్రాతంగా పనిచేయడం వల్ల ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వేడుకలు ప్రశాంతంగా జరిగాయి. ఈ వేడుకల్లో మల్కాజ్ గిరి డీసీపీ పద్మజ ఐపిఎస్, ఎల్ బి నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర ఐపీఎస్ మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఐనవోలు శ్రీ భ్రమరాంబిక అమ్మవారి దర్శనం చేసుకున్న మాజీ కో ఆప్షన్ సభ్యులు దంతూరి మల్లయ్య గౌడ్

సుద్దాల, వార్త వేదిక సూర్య డిసెంబర్ 01: బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా సుద్దాల గ్రామం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కోఆప్షన్ సభ్యులు దంతురి మల్లయ్య గౌడ్ కుటుంబ సమేతంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కోరిన కోరికలు తీర్చే శ్రీ భ్రమరాంబిక అమ్మవారి దర్శనం గావించారు.

ఈ సందర్భంగా దంతూరి మల్లయ్య గౌడ్ మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా అమ్మవారి దర్శనం చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు అదేవిధంగా ఈ నూతన సంవత్సరం తెలుగు రాష్ట్రాల ప్రజలకు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలు సకల ఐశ్వర్యాలు పొందాలని వేడుకున్నట్లు తెలిపారు నూతన సంవత్సరం నూతన సంవత్సరం పురస్కరించుకొని దేవాదాయ శాఖ భక్తుల సౌకర్యార్థం మంచి




ఏర్పాట్లు చేశారని తెలియజేశారు యువకులు విద్యావంతులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందినట్లు తెలిపారు యువకుల్లో ఆధ్యాత్మికత చాలా అవసరమని ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా మానసిక ఉత్సాహం భక్తి ప్రశాంతతలు లభిస్తాయని ధర్మ బద్ధ జీవనం గడపడం మంచిదని తెలిపారు యువత పాశ్చాత్య సంస్కృతిని విడనాడి సనాతన ధర్మాన్ని అలవర్చుకోవాలని తద్వారా మంచి పురోగతి సాధించే అవకాశాలు మెండుగా ఉంటే అని తెలిపారు.

ఈ పుణ్యక్షేత్ర యాత్రలో దంతూరి మల్లయ్య గౌడ్ తో పాటు వారి బంధుమిత్రులు తీగల సత్తయ్య గౌడ్ మరియు పడకంటి జంగాచారి తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు వేశారుకానీ ఇరువైపులా..

# మట్టి పోయడం మరిచారు

సంస్థాన్ నారాయణపురం, (వార్త వేదిక సూర్య): గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అమలు చేస్తూ కొంతమంది కాంట్రాక్టులు మండలంలోని పలు గ్రామాలలో సిసి రోడ్లు వేశారు కానీ ఇరుపక్కల మట్టి పోయ్యకపోవడం ద్వారా ప్రతిరోజు వ్యవసాయ బావుల వద్దకు(వెళ్లే రైతులు ఇతర వాహనాలు దారులు ప్రమాదాలకు గురి అవుతున్నారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదాలకు కారకులయ్యారు సీసీ రోడ్లు వేసి మూడు నెలలు గడుస్తున్న ఇంతవరకు మండలంలోని గ్రామాలలో వేసి సీసీ రోడ్ల ఇరువైపులా మట్టి పోయకపోవడం ద్వారా అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది వెంటనే అధికారులు గుర్తించి నూతనంగా వేసినటువంటి సిసి రోడ్లకు ఇరువైపులా మట్టిని పోయించవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది.

నాసిరకం సిమెంటుతో వేశారని దాంతో సిసి రోడ్లు పూర్తిగా నెర్రెలు భారీ పలుచోట్లలో పాడైపోయాయని కొంతమంది ఆరోపిస్తున్నారు ప్రభుత్వ అధికారుల పనితీరు వల్లనే ఈ నాసిరకం సిసి రోడ్లు వేశారని కొంతమంది అంటున్నారు తక్షణమే గుర్తించి సీసీ రోడ్ల వెంట ఉన్న మట్టిని పోయించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు



## జయహెూ జన హృదయ నేత.. నూతన ఉత్తేజాన్ని నింపే లీడర్

**ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సుద్దాల కాంగ్రెస్ పార్టీ కో ఆప్షన్ నెంబర్ దంతురి మల్లయ్య గౌడ్**

గుండాల, (వార్త వేదిక సూర్య): గుండాల మండల రామరం గ్రామానికి చెందిన ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ అందరివాడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జనం కోసం పరితపించే జననాయకుడు ముక్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనసు గెలుచుకున్న గొప్ప మృదు స్వభవి ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ కి హృదయ పూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు చిన్నతనం నుంచి నాయకుడిగా ఎన్నో ఉద్యమాలు చేసి కార్యకర్తలకు వెన్నంటి ఉండి కష్టాలు తీర్చి గుండాల మండలంలో పేద ప్రజలకు సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారం చేసి నిరంతరం ప్రజల కోసం కృషి చేస్తూ మన ఆలేరు నాయకులు బ్లాక్ కంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్ భవిష్యత్తులో తను ఉన్న రంగంలో ఇంకా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఇలాంటి పుట్టినరోజు వేడుకలను ఘనంగా మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ళ పాటు సుఖంగా జీవించాలని మనస్ఫూర్తిగా హ భగవంతుడుని ప్రార్థిస్తున్నాము అని తెలియజేసారు ఈ కార్యక్రమంలో జంపాల సోమన్న,దంతురి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# 16 మంది టీచర్లపై వేటు

**యాదాద్రి భువనగిరి జిల్లా డీఈవో సత్యనారాయణ**

హైదరాబాద్, జనవరి1 (వార్త వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లాలో దీర్ఘకాలికంగా విధులకు డుమ్మా కొడుతున్న 16 మంది టీచర్లపై వేటు పడింది. వారిని సర్వీస్ నుంచి తొలగిస్తూ విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని పలు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాలకు రాకుండానే అన్ని సదుపాయాలు పొందుతున్నారు. స్కూల్ అసిస్టెంట్ గీతారాణి, ఎస్జీటీలు విజయలక్ష్మి, శ్రీనివాస్ రెడ్డి, ఉమారాణి, ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్ హమీద్, స్వప్న, మాధవి, నవీన్ కుమార్, ఎం.ఉమాదేవి, క్రాంతి కిరణ్, జె.ఉమాదేవి, నర్సింహారావు, శైలజ, భాగ్యలక్ష్మి, కిరణ్‌కుమారి 2005 నుంచి 2022 వరకు అనధికారికంగా విధులకు గైర్హాజరయ్యారు.



ఈ విషయం విద్యాశాఖ దృష్టికి వెళ్లడంతో.. దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరవ్వడంపై వివరణ ఇవ్వాలని సదరు ఉపాధ్యాయులను నోటీసులు ఇచ్చింది. అయినప్పటికీ స్పందించలేదు. దీంతో విద్యాశాఖ అధికారులు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి 16 మంది ఉపాధ్యాయులను సర్వీసు నుంచి తొలగించారు. ఈ విషయాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా డీఈవో సత్యనారాయణ తెలిపారు. యాదాద్రి జిల్లాలో 16 మంది ప్రభుత్వ టీచర్లను విధుల్లో నుంచి తొలగించారు. వీరు దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరు కావడంతో డీఈవో ఇటీవల నోటీసులిచ్చారు. అయినప్పటికీ స్పందించకపోవడంతో సర్వీస్ నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY











# సంకెళ్లు వేసుకొని
# సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన

**నల్లగొండ టౌన్, జనవరి 1(వార్తా వేదిక సూర్య):**
సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ నల్గొండ కలక్టరేట్ ముందు 23వ రోజు కూడా ఆ సంఘం ఆధ్వర్యంలో కొనసాగిన నిరవధిక సమ్మె. సమ్మెలో భాగంగా చేతులకు సంకెళ్లు వేసుకొని నిరసన తెలిపారు. 20 ఎండ్ల నుండి వెట్టి చాకిరికి గురి ఔతున్నమని, ఈ బానిస బ్రతుకుల సంకెళ్లను ప్రభుత్వమే తీసివేసి తక్షణమే పే స్కేల్ అమలు చేస్తూ విద్యా శాఖలో విలీనం చేయాలని కోరారు.ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మొల్గూరి కృష్ణ బొమ్మగానీ రాజు మాట్లాడుతూ సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేసి ప్రభుత్వం వెంటనే స్పందించి చర్చలు జరిపి మా యొక్క డిమాండ్ లకు పరిష్కారం చూపాలని కోరారు. దీక్షకు మద్దతు గా టీయుపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇరుగు శ్రీరాములు బత్తిని భాస్కర్, రాష్ట్ర నాయకులు పాపిరెడ్డి, మీర్యాల మురళీ, శ్రీనివాస్ పాల్గొని సంఘీభావం తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కంచర్ల మహేందర్, క్రాంతి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, ఎమ్ నీలాంబరి, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి , కోశాధికారి పుష్పలత, సాయిలు, ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు,ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు,బంటు రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, జి వెంకటేశ్వర్లు,ధార వెంకన్న, శ్రీనివాస్, వి రమేష్, వసంత, సుజాత, నిరంజన్, వెంకటకృష్ణ, నాగయ్య, భిక్షం, బిక్షమా చారి, మొయిజ్ ఖాన్, పరమేశ్,నాగభూషణం చారి, రహీం, పాండు నాయక్, జానయ్యా, చంద్రమౌళి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




## షాలోమ్ వర్షిప్ సెంటర్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**నల్లగొండ టౌన్, జనవరి 1(వార్తా వేదిక సూర్య):**
నల్లగొండ లోని హైదరాబాద్ రోడ్ లో సుందరయ్య కాలానీలో ఉన్న షాలోమ్ వర్షిప్ సెంటర్ లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిషప్ డా. సుధీర్ కుమార్ వాక్య ప్రవచనములు ప్రభోదించారు. అనంతరం అందరికీ అన్నదానము, వస్త్రధానము చేశారు.ఈ కార్యక్రమంలో జాన్ సుదీప్ , ప్రిస్కిల్లా, జ్యోతి, ప్రభుదాస్, కిరణ్, శేఖర్ రెడ్డి, డేవిడ్, ప్రవీణ్ , సంజీవ్, ఇందిరా, మాణిక్యం పాల్గొన్నారు.

## డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రమేష్ నాయక్

**దేవరకొండ జనవరి 1 న్యూస్ (వార్త వేదిక సూర్య):**
మంగళవారం రోజున ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ని కలసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామావత్ రమేష్ నాయక్ కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంకీర్తన



ఫౌండేషన్ వారి 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారి చేతుల మీదగా ఆవిష్కరణ చేయడం జరిగింది డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సంకీర్తన ఫౌండేషన్ రాబోయే కాలంలో మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తు పేద విద్యార్థులకు సహాయం చేయాలని వారికి మా సపోర్టు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో సంకీర్తన ఫౌండేషన్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్, మల్లేష్, నేహ్రు తదితరులు పాల్గొన్నారు

## హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చ్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

### ప్రత్యేక ప్రార్థన నిర్వహించిన క్రైస్తవులు

**నల్లగొండ టౌన్, జనవరి 1(వార్తా వేదిక సూర్య):**
2025 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని స్థానిక మిర్యాలగూడ రోడ్ గల హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చి లో ప్రత్యేక క్రీస్తు, గీతాలను ఆలపించారు , అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు,, ఈ సందర్భంగా పాస్టర్ పి ఆర్ డేవిడ్ క్రీస్తు సందేశాన్ని అందించారు,, అనంతరం పాస్టర్స్ , వినోద్ కుమార్,,దా నీయేలు, మాట్లాడుతూ గత సంవత్సరం దేవుడు చేసిన ప్రతి మేలుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ నూతన సంవత్సరంలో కూడా యేసయ్య మేలులు ప్రజల పైన ఉండాలని వారు ఆకాంక్షించారు,



అదేవిధంగా సర్వ మానవాళి రక్షణ కోసం ఏసుప్రభు జన్మించి వారి పాపాలను రూపుమాపేందుకు రక్తం చిందించి సిలువ మరణం ఉంది తిరిగి లేచిన గొప్ప దేవుడని యేసయ్య సేవలను కొనియాడారు, ప్రతి ఒక్కరు ఏసుప్రభు చూపిన మార్గంలో పైనుంచి తమ జీవితాలను ఆనందమయం చేసుకోవాలని సూచించారు ,అదేవిధంగా దేశ ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని వారు ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో పాస్టర్స్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సత్యసాయి సేవా సమితి, నల్లగొండ వారి ఆధ్వర్యములో "45రోజుల ఉచిత బ్యూటిషియన్ శిక్షణా కార్యక్రమము"

**నల్లగొండ టౌన్, జనవరి 1(వార్తా వేదిక సూర్య):**
భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో, స్వామి వారి శత జయంతి వేడుకలను పురస్కరించుకొని శ్రీ సత్యసాయి స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమములో భాగముగా, శ్రీ సత్యసాయి సేవా సమితి, నల్లగొండ వారి ఆధ్వర్యములో స్థానిక రాఘవేంద్ర కాలనీలో గల శ్రీ సత్యసాయి మందిరములో బుధ వారం "45రోజుల ఉచిత బ్యూటిషియన్ శిక్షణా కార్యక్రమము" ప్రారంభించారు.

35వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి ధనలక్ష్మి వెంకటేశ్వర్లు , శ్రీ సత్యసాయి సేవా సంస్థలు నల్లగొండ జిల్లా పతాధికారులు జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ట్రెయినర్లు సంధ్య, జ్యోతి మాట్లాడుతూ.. కోర్సు వివరాలు, ఉపయోగము, విద్యార్థులకు నియమ నిబంధనలు తెలియచేసారు. వార్డు కౌన్సిలర్ ధనలక్ష్మి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సత్యసాయి సేవా సమితి నల్లగొండ వారు చేసే వివిధ సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో 35వ వార్డు కౌన్సిలర్ ధనలక్ష్మి వెంకటేశ్వర్లు , శ్రీ సత్యసాయి సేవా సంస్థలు నల్లగొండ జిల్లా సేవాదళ్ ఇన్చార్జి డీ.వీ.రెడ్డి , జిల్లా మహిళా ఇన్చార్జి ఝాన్సి , జిల్లా మహిళా యువ జన సమన్వయ కర్త జయశ్రీ, పురుష యువజన సమన్వయకర్త శ్రీనివాస గుప్త, జిల్లా రిసోర్స్ పర్సన్ డా.జయ ప్రకాష్ రెడ్డి, సమితి కన్వీనర్ విశ్వేశ్వర్ మరియు సమితి పతాధికారులు, సమితి సేవాదళ్ పాల్గొన్నారు.









## మునుగోడు ఎమ్మెల్యేకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అడ్డగూడూరు మండల కాంగ్రెస్ నాయకులు

**నల్లగొండ టౌన్, జనవరి 1(వార్తా వేదిక సూర్య):**
నూతన సంవత్సరం సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని వారి నివాసంలో అడ్డగూడూరు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువలతో, బొకేలతో ఘనంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంభట్ల పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో బ్రాహ్మణోత్తములు వేధ మంత్రాలతో రాజగోపాల్ రెడ్డి ని ఆశీర్వదించారు. అనంతరం నాయకులకు, కార్యకర్తలకు రాజగోపాల్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు నారగోని అంజయ్య గౌడ్, వల్లంభట్ల రవీందర్రావు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు పనుమటి దుర్గ, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్, గూడెపు పాండు, యేసు రత్నం, భిక్షం రెడ్డి, టిపిసిసి నాయకులు గూడెపు నాగరాజు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కప్పల రాజేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి మారిశెట్టి మల్లేష్, రాచకొండ సతీష్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు ఎండీ షకీల్, కప్పల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ ప్రశాంతంగా జరుపుకోవాలి


**నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు**

**-2025 సంవత్సరంలో సరికొత్త ఆశలు, లక్ష్యాలతో నియోజకవర్గ ప్రజలు మరింత సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో జీవించాలి**

**దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ జనవరి 1 న్యూస్ (వార్తా వేదిక సూర్య):**
గతాన్ని సమీక్షించుకుంటూ,వర్తమానాన్ని విశ్లేషించుకుంటూ, భవిష్యత్తును అన్వయించుకుంటూ మన జీవితాలను మరింత గుణా త్మకంగా తీర్చిదిద్దుకోవడం ద్వారానే నూతనత్వం సంతరిస్తుందని తెలిపారు. నిర్దిష్ట లక్ష్యాలను రూపొందించుకుని యువత తమ ఆశయ సాధనకై ముందుకు సాగాలన్నారు. జీవితం పట్ల సరైన దృక్పథం, సంకల్ప బలం ఉంటేనే లక్ష్య సాధనలో సఫలీకృతులు అవుతారని పునరుద్ఘాటించారు.ఎన్నో అవాంతరాలు,సమస్యలు, వివక్షను ఎదుర్కొంటూ నేడు భారతదేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్ర గత కెసిఆర్ గారి ప్రభుత్వంలో రాష్ట్రం ప్రగతి ప్రస్థానం అందరికీ ఆదర్శమని స్పష్టం చేశారు.





# కెప్టెన్సీ రేసులో బుమ్రా..!

### రోహిత్ శర్మ జట్టుకు గుడ్ బై చెప్పే అవకాశాలు

## భారత్‌కు కొత్త కెప్టెన్ వేటలో బీసిసిఐ



ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ ఓవైపు కఠిన పరిస్థితులు ఎదుర్కొంటోంది. ఓ టెస్టు గెలిచి రెండు టెస్టులు ఓడిపోయింది. ఇప్పుడు తప్పక గెలవాల్సిన సిడ్నీ టెస్టులో గెలుపు కోసం వ్యూహాలు రచిస్తోంది. అయితే అన్నింటి కంటే పెద్ద సమస్యగా మారిన టెస్టు జట్టు కెప్టెన్సీ విషయంలో బీసీసీఐ సైతం మల్లగుల్లాలు పడుతోంది. టీమిండియాలో ఉన్న పరిమిత ఆప్షన్లే అందుకు కారణంగా కనిపిస్తున్నాయి. దీంతో రోహిత్ శర్మ సిడ్నీ టెస్టు తర్వాత తప్పుకుంటే కొత్త కెప్టెన్ ఎవరన్న చర్చ జరుగుతోంది. భారత్-ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ టెస్టు సిరీస్ లో ప్రస్తుతం కంగారూలు 2-1 ఆధిక్యంలో ఉన్నారు. సిడ్నీలో ఎల్లుండి ప్రారంభమయ్యే చివరి టెస్టులో భారత్ తప్పక గెలవాల్సిన పరిస్థితి. ఈ మ్యాచ్ లో గెలిస్తే సిరీస్ సమం చేసే అవకాశాలు, అలాగే ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్ రేసులో నిలిచే అవకాశాలు ఉంటాయి. అయితే ప్రస్తుతం టీమిండియా ఫామ్, కెప్టెన్ రోహిత్ శర్మ వ్యక్తిగత ప్రదర్శన, ఇతర ఆటగాళ్ల ఫామ్ ఇలా ఎటు చూసినా ఆందోళనకర పరిస్థితులే నెలకొన్నాయి. ఇప్పుడే ఇలా ఉంటే సిడ్నీ టెస్టు తర్వాత రోహిత్ శర్మ తప్పుకుంటే పరిస్థితి మరింత దారుణంగా మారనుంది. సిడ్నీ టెస్టు తర్వాత రోహిత్ శర్మతో పాటు కోహ్లీ కూడా జట్టుకు గుడ్ బై చెప్పే అవకాశాలు ఉన్నాయి.

రోహిత్ చివరి నిమిషంలో నిర్ణయం మార్చుకుంటే తప్ప భారత్ కు కొత్త కెప్టెన్ ను వెతుక్కోక తప్పని పరిస్థితి. దీంతో పెర్త్ టెస్టులో కెప్టెన్సీ తీసుకుని భారత్ ను గెలిపించిన పేసర్ జస్ ప్రీత్ బుమ్రా ఇప్పుడు టెస్టు జట్టు కెప్టెన్సీ ఆశాకిరణంలా కనిపిస్తున్నాడు. ప్రస్తుతం జట్టుకు వైస్ కెప్టెన్ గా ఉన్న బుమ్రా కెప్టెన్సీ రేసులో ముందున్నాడు. అయితే బుమ్రా తరచూ గాయాల పాలవుతుండటం, జట్టుకు అందుబాటులో ఉండకపోవడంతో అతన్ని నమ్మి టెస్టు కెప్టెన్సీ అప్పజెప్పే పరిస్థితీ లేదు. దీంతో బీసీసీఐ ఆలోచనలో పడింది. ఇందుకు బీసీసీఐ వద్ద ఉన్న మరో పరిష్కారం కెప్టెన్సీ విభజన. రోహిత్ తరహాలో బుమ్రా టెస్టు, టీ20 ఫార్మాట్లలో జట్టును నడిపించే పరిస్థితి లేదు. దీంతో టెస్టు జట్టుకు ప్రస్తుతానికి బుమ్రాను కెప్టెన్ గా ప్రకటించి వన్డేలకు కొత్త కెప్టెన్ ను వెతుక్కోవడమే మేలనిపిస్తోంది.

రోహిత్ ఇంకా వన్డేల్లో రిటైర్మెంట్ తీసుకోలేదు. కాబట్టి ఎలాగో ఛాంపియన్స్ ట్రోఫీ వరకూ అందుబాటులో ఉంటాడు. ఆ తర్వాత కెఎల్ రాహుల్, శ్రేయాస్ అయ్యర్, రిషబ్ పంత్ లలో ఒకరికి వన్డే కెప్టెన్సీ ఇచ్చే అవకాశాలున్నాయి. టీ20ల్లో ఎలాగో సూర్యకుమార్ యాదవ్ ఇప్పటికే మంచి కెప్టెన్ గా రాణిస్తున్నాడు. కాబట్టి ఇదే బీసీసీఐకి బెటర్ ఆప్షన్ లా ఉంది.

# జైస్వాల్, నితీష్ రెడ్డిలకూ ప్రమోషన్ ఛాన్స్

సెంట్రల్ కాంట్రాక్ట్‌లో మార్పులకు బీసీసీఐ కసరత్తు

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలకు ఏ గ్రేడ్‌కి తగ్గించే అవకాశం

పంత్, జడేజా గ్రేడ్ లలో కూడా మార్పుకు బీసీసీఐ అడుగులు





2024లో టీమిండియా ప్రదర్శన ఆశాజనకంగా ఏమి లేదు. గతేడాది టీ20 ప్రపంచకప్‌ను గెలవడమే కాకుండా టీమిండియా రాణించలేకపోయింది. ఓ వైపు జట్టులోని స్టార్ ప్లేయర్లు చేతులు ఎత్తివేయగా, మరోవైపు యువ ఆటగాళ్లు చెప్పుకోదగ్గ ప్రదర్శన చేశారు. అందువల్ల 2025లో టీమిండియా వెటరన్లకు బీసీసీఐ పెద్ద ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉందని, సెంట్రల్ కాంట్రాక్ట్‌లో చాలా మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని పలువురు క్రికెట్ నిపుణలు చెబుతున్నారు. ప్రస్తుతం ఏం గ్రేడ్‌లో ఉన్న ఆటగాళ్లను డిమోట్ చేసే అవకాశం ఉంది. అలాగే జైస్వాల్, నితీష్ రెడ్డి లాంటి యువ ఆటగాళ్లు మంచి ప్రదర్శన కనబరిచే అవకాశం ఉంది. 2024లో టెస్టు, వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ ఫామ్‌లో లేడు. అందువల్ల రోహిత్ పేలవమైన ప్రదర్శన కారణంగా బీసీసీఐ ఏం గ్రేడ్ నుండి ఏ గ్రేడ్‌కి తగ్గించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఏం గ్రేడ్‌లో ఉన్న రోహిత్ ఏటా రూ.7 కోట్లు జీతం పొందుతున్నాడు. కానీ ఏ గ్రేడ్ కు దిగజారితే ఏడాదికి రూ.5 కోట్లే వస్తాయి. విరాట్ కోహ్లి రోహిత్ లాగే అంతగా పదర్శన ఏమి చేయడం లేదు. దీంతో విరాట్‌ను కూడా ఏ గ్రేడ్‌కి తగ్గించే అవకాశం ఉంది. ఈ ఏడాది టెస్టుల్లో 1478 పరుగులతో యశస్వి జైస్వాల్ సత్తాచాటాడు. అందువల్ల బీసీసీఐ కాంట్రాక్ట్‌లో జైస్వాల్‌కు పదోన్నతి లభించే అవకాశం ఉంది. జైస్వాల్ ప్రస్తుతం రూ.3 కోట్ల వార్షిక వేతనంతో బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్‌లో బి గ్రేడ్‌లో ఉన్నాడు. ఇటీవల అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన నితీష్ కుమార్ రెడ్డి ఆస్ట్రేలియా పర్యటనలో అద్భుత ప్రదర్శన చేశాడు. బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్‌లో సి-గ్రేడ్‌లో ఉన్నాడు. ఏటా రూ.1 కోటి జీతం వస్తుంది.

# రిషబ్ పంత్‌పై వేటు పడేనా?

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఐదో టెస్ట్ జనవరి 3 నుంచి ప్రారంభం కానుంది. ఇప్పటికే ఈ సిరీస్ లో ఆస్ట్రేలియా 2-1 తేడాతో ఆధిక్యంలో ఉంది. ఈ టెస్ట్ లో గెలిస్తేనే సిరీస్ సమం అవుతుంది. లేకుంటే ఆసీస్ సొంత అవుతుంది. అందుకే ఐదో టెస్ట్ గెలవాలని టీమిండియా పట్టుదలగా ఉంది. చివరి టెస్ట్ లో ఆడే జట్టులో మార్పులు చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా రిషబ్ పంత్ పట్ల జట్టు మేనేజ్ మెంట్ కఠిన నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. రిషబ్ పంత్ స్థానంలో ధృవ్ జురెల్ ను జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. ఈ యువ కీపర్-బ్యాటర్ ఈ సిరీస్ కు ముందు ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్ లో రాణించాడు. మెల్‌బోర్న్ పిచ్‌పై 80, 68 పరుగులు చేశాడు. ముంబైతో జరిగిన ఇరానీ ట్రోఫీలో రాజస్థాన్ తరఫున 93 పరుగులతో జురెల్ ఆకట్టుకున్నాడు. అయితే పెర్త్‌లో జరిగిన తొలి టెస్టుకు జురెల్ 11, 1 పరుగే చేశాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 12 పరుగులే చేశాడు. సిడ్నీ టెస్టులో పేలుడు బ్యాటింగ్ కంటే నిలకడ, స్థిరత్వంగా బ్యాటింగ్ చేసేవారికి భారత మేనేజ్‌మెంట్ ప్రాధాన్యత ఇస్తున్నట్లు కనిపిస్తోంది. రెడ్-బాల్ క్రికెట్‌లో భారత్ గేమ్-ఛేంజర్‌గా రిషబ్ పంత్ వరుసగా విఫలం అవుతూ వస్తున్నాడు. నాలుగు టెస్టుల్లో, పంత్ 37, 1, 21, 28, 9, 28, 30 పరుగలు చేశాడు. 22 సగటుతో 154 పరుగులు మాత్రమే చేయగలిగాడు. టెస్ట్ క్రికెట్ ను వన్డే క్రికెట్ లా ఆడడం వల్ల పంత్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు నిర్లక్ష్యంగా ఆడి వికెట్ పడేసుకుంటున్నాడు. బాక్సింగ్ డే టెస్ట్ లో మొదటి ఇన్నింగ్స్ పంత్ ఓ షాట్ ఆడి ఔటయ్యాడు. దీనిపై భారత మాజీ ఆటగాడు సునీల్ గవాస్కర్ ఫైర్ అయ్యాడు. అక్కడ ఫిల్డర్ ఉన్నా అటే షాట్ ఎలా ఆడతావని ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ నేపథ్యంలోనే తుది జట్టులో పంత్ కు స్థానం ఉండకపోవచ్చని భావిస్తున్నారు. రిషబ్ పంత్ గత రెండు ఆస్ట్రేలియా పర్యటనల్లో అదరగొట్టిన సంగి తెలిసిందే. కానీ ఈసారి మాత్రం నిరాశ పరుస్తున్నాడు. కెప్టెన్ రోహిత్ శర్మ కూడా ఫామ్ లో లేనప్పటికీ అతని స్థానం పదిలంగా ఉండనుంది.



జట్టు మేనేజ్ మెంట్ కఠిన నిర్ణయం తీసుకునే అవకాశం

జట్టులోకి రానున్న ధృవ్ జురెల్

# మీరు ఇప్పటికైనా మేల్కొన్నారా?

## టీమిండియా ఆటగాళ్లపై నోరుపారేసుకున్న గంభీర్

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024-25లో టీమిండియా వెనుకబడింది. విజయంతో సిరీస్‌ను ప్రారంభించిన భారత జట్టు గత 3 మ్యాచ్‌ల్లో 2 ఓడిపోగా, ఒక మ్యాచ్ డ్రాగా ముగిసింది. మెల్‌బోర్న్ టెస్ట్‌లో కూడా టీమిండియా చాలా చెత్త ప్రదర్శన చేసింది. యంగ్ ప్లేయర్లు జైస్వాల్, నితీశ్ కూమార్ రెడ్డి, పేసర్ బుమ్రాలు తప్ప మిగితా ఎవరు పెద్దగా పదర్శన కనబరచలేదు. ఇది ఇలా ఉంటే ఈ ఏడాది తొలిరోజే ఓ షాకింగ్ న్యూస్ వెలుగులోకి వచ్చింది. టీమ్ ఇండియా డ్రెస్సింగ్ రూమ్ విషయం లీక్ అయింది. మీడియా కథనాల ప్రకారం, టీమ్ ఇండియా డ్రెస్సింగ్ రూమ్‌లో వాతవరణం అంతా బాగా ఏమి లేదని తెలుస్తుంది. మెల్‌బోర్న్ టెస్టులో ఓటమి తర్వాత టీమిండియా డ్రెస్సింగ్ రూమ్‌లో పెద్ద దుమారమే రేగింది. దీంతో షాకింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. భారత బ్యాట్స్‌మెన్‌ల ఆటతీరుపై గౌతమ్ గంభీర్ ఏమాత్రం సంతోషంగా లేడని, మెల్‌బోర్న్ మ్యాచ్‌లో ఓడిపోయిన తర్వాత రోహిత్ శర్మ-విరాట్ కోహ్లి సహా మొత్తం భారత జట్టుపై గంభీర్ డ్రెస్సింగ్ రూమ్‌లోనే విరుచుకు పడ్డినట్లు తెలుస్తుంది. గంభీర్ ఆటగాళ్లను ఉద్దేశించి మీరు ఇప్పటికైనా మేల్కొన్నారా అని తిట్టినట్లు తెలుస్తుంది. అంతే కాకుండా భవిష్యత్తులో తన వ్యూహాన్ని పాటించని వారిని కూడా జట్టు నుంచి తప్పించే అవకాశం ఉందని గంభీర్ ఆటగాళ్లను హెచ్చరించాడు. జూలై 9న కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన గంభీర్ ఇప్పటివరకు ఆటగాళ్లకు స్వేచ్ఛనిచ్చాడు. అయితే, ఇటీవల పేలవమైన ఆటతీరుతో విసిగిపోయిన అతను ఇప్పుడు ఆటగాళ్లపై కఠినంగా వ్యవహరించనున్నట్లు తెలుస్తుంది. డ్రెస్సింగ్ రూమ్‌లో ఫైట్‌తో పాటు.. టీమిండియా ఎంపిక విషయంలో కూడా ఓ పెద్ద విషయం రివీల్ అయింది. ఈ BGT టెస్టు సిరీస్ గంభీర్‌కి ఇదే తొలి పర్యటన.. ఈ టూర్‌లో అనుభవం ఉన్న బ్యాట్స్‌మెన్ ఛటేశ్వర్ పుజారాను జట్టులోకి తీసుకోవాలని గంభీర్ భావించాడు. కానీ అతని మాటలను భారత సెలక్టర్లు అంగీకరించ లేదు. ఆస్ట్రేలియాలో ఛెతేశ్వర్ పుజారా గణాంకాలు బాగా ఆకట్టుకున్నాయి, క్రీజులో ఎక్కువ సమయం ఎలా గడపాలో అతనికి తెలుసు అని గంభీర్ సెలక్టర్లుతో చెప్పినట్లు సమాచారం. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ తొలి మ్యాచ్‌లో రోహిత్ శర్మ జట్టులో లేరు. దీంతో జస్ప్రీత్ బుమ్రా జట్టుకు నాయకత్వం వహించాడు. అయితే బుమ్రాను కెప్టెన్‌గా చేయడానికి జట్టులోని ఒక ఆటగాడు ఇష్టపడలేదని మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే ఆటగాళ్ల మధ్య కొంత వైరుధ్యం ఉందని, అది ఆటపై ప్రభావం చూపుతున్నదని స్పష్టమైంది. టీమిండియా డ్రెస్సింగ్ రూమ్ నుండి ఈ విషయాలన్నీ లీక్ కావడంతో భారత క్రికెట్‌లో కలకలం రేగింది. దీనిపై క్రికెట్ అభిమానులు సోషల్ మీడియాలో చర్చ జరుగుతుంది. మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ కూడా ఒక పోస్ట్‌లో డ్రెస్సింగ్ రూమ్ లీక్ కావడంపై తన అభిప్రాయాన్ని తెలిపారు. 'డ్రెస్సింగ్ రూమ్‌లో ఏమి జరుగుతుందో డ్రెస్సింగ్ రూమ్‌లో మాత్రమే ఉండాలి!' ఆయన పేర్కొన్నాడు.





## జనవరి 2న 'గేమ్ చేంజర్' థియేట్రికల్ ట్రైలర్

**- పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో రామ్‌చరణ్**

గ్లోబల్‌స్టార్ రామ్ చరణ్ భారీ పాన్ ఇండియా మూవీ 'గేమ్ చేంజర్'కి కౌంట్ డౌన్ షురూ అయ్యింది. మాస్టర్ ఫిల్మ్ మేకర్ శంకర్ ఈ పొలిటికల్ యాక్షన్ డ్రామాను తెరకెక్కించారు. సినిమాపై అంచనాలు రోజు రోజుకీ పెరుగుతున్నాయి. మెగాభిమానులు, ప్రేక్షకులు సినిమాను ఎప్పుడెప్పుడు చూద్దామా! అని ఎగ్జయిట్‌మెంట్‌తో వెయిట్ చేస్తున్నారు. ఈ ఎగ్జయిట్‌మెంట్‌ను నెక్స్‌ట్ రేంజ్‌కు తీసుకెళ్లే కార్యక్రమానికి చిత్ర యూనిట్ శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా జనవరి 2న 'గేమ్ చేంజర్' ట్రైలర్‌ను విడుదల చేసి న్యూ ఇయర్ ట్రీట్‌ను అందించటానికి సిద్ధమైంది. ఇప్పటి వరకు 'గేమ్ చేంజర్' నుంచి వచ్చిన సాంగ్స్, టీజర్, పోస్టర్స్, ప్రమోషనల్ కంటెంట్‌తో ఎక్స్‌పెక్టేషన్స్ పీక్స్‌కి చేరుకున్నాయి. ఇప్పుడు ట్రైలర్ కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. స్టార్ డైరెక్టర్ శంకర్ ప్రపంచంలో గ్లోబల్ స్టార్ ఎలా ఉంటాడో చూడాలని అందరూ వెయిట్ చేస్తున్నారు. ఈ సినిమా ట్రైలర్ అంచనాలను అందుకుని ప్రేక్షకులను మెప్పిస్తుందని మేకర్స్ భావిస్తున్నారు.

## 'భైరవం' ఫస్ట్ సింగిల్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ మోస్ట్ ఎవైటెడ్ క్రేజీ ప్రాజెక్ట్ 'భైరవం'. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై కెకె రాధామోహన్ ప్రతిష్టాత్మకంగా



నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గడా సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన లీడ్ యాక్టర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్స్ స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఇప్పుడు మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్స్ ని కి స్టార్ట్ చేస్తున్నారు. హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పుట్టిన రోజు సందర్భంగా భైరవం ఫస్ట్ సింగిల్ ఓ వెన్నెల సాంగ్ జనవరి 3న రిలీజ్ చేస్తున్నారు. సాంగ్ ఎనౌన్స్ మెంట్ పోస్టర్ లో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ రగ్గడ్ అండ్ మ్యాసీ అవతార్ లో కనిపించడం అదిరిపోయింది. అదితి శంకర్ పల్లెటూరి అమ్మాయిగా ఆకట్టుకున్నారు. పోస్టర్ లో ప్రజెంట్ చేసిన మాస్ డ్యాన్స్ మూమెంట్ కట్టిపడేసింది. ఈ చిత్రానికి శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ హరి కె వేదాంతం, ఛోటా కె ప్రసాద్ ఎడిటింగ్, బ్రహ్మ కదలి ప్రొడక్షన్ డిజైనర్. సత్యర్షి, తూమ్ వెంకట్ డైలాగ్స్ రాస్తున్నారు.

## జనవరి 6న 'హరి హర వీరమల్లు పార్ట్-1 "మాట వినాలి"

ప్రాంతీయ భాషా చిత్రాలతోనే జాతీయ స్థాయి గుర్తింపు పొందిన అతికొద్ది మంది కథానాయకులలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఒకరు. ఆయన తన సినీ ప్రయాణంలో తొలిసారిగా 'హరి హర వీర మల్లు పార్ట్-1 స్వోర్డ్ వర్సెస్ స్పిరిట్' అనే పీరియాడికల్ యాక్షన్ సినిమాలో నటిస్తున్నారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు ఈ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. యువ దర్శకుడు జ్యోతి కృష్ణ ఈ భారీ యాక్షన్ ఎపిక్‌ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న 'హరి హర వీర మల్లు' చిత్ర పాటల కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా అభిమానులు, ప్రేక్షకుల్లో ఉత్సాహం నింపే వార్తను తాజాగా నిర్మాతలు పంచుకున్నారు. 'హరి హర వీర మల్లు' నుంచి 'మాట వినాలి' అంటూ సాగే మొదటి గీతాన్ని జనవరి 6వ తేదీన ఉదయం 9:06 గంటలకు విడుదల చేయనున్నట్లు తెలుపుతూ ప్రత్యేక పోస్టర్‌ను వదిలారు. తుఫానుకి ముందు ప్రశాంతతలా, యుద్ధానికి ముందు చిరునవ్వు చిందిస్తూ ప్రశాంతంగా కనిపిస్తున్న యోధుడిలా ఉన్న పవన్ కళ్యాణ్ లుక్ పోస్టర్‌లో ఆకట్టుకుంటోంది. పెంచల్ దాస్ సాహిత్యం అందించిన ఈ గీతాన్ని పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ స్వయంగా ఆలపించడం విశేషం.





## ఏప్రిల్ 10న వరల్డ్ వైడ్ 'జాక్'

డీజే టిల్లు ఫ్రాంచైజీ చిత్రాల బ్లాక్‌బస్టర్ తర్వాత స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తోన్న మరో క్రేజీ ప్రాజెక్ట్ 'జాక్‌లి కొంచెం క్రాక్'. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బొమ్మరిల్లు దర్శకత్వం వహిస్తున్నారు. సిద్ధు జొన్నలగడ్డ, బొమ్మరిల్లు భాస్కర్ కలయికలో సరికొత్త జోనర్‌లో'జాక్- కొంచెం క్రాక్' మూవీ రూపొందుతోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బివిఎస్ఎన్ ప్రసాద్ 'జాక్- కొంచెం క్రాక్' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 10న గ్రాండ్ లెవల్లో రిలీజ్ కానుంది. ప్రస్తుతం ఈ మూవీ చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. ఈ క్రమంలో న్యూ ఇయర్ సందర్భంగా మేకర్స్ అందరికీ విషెష్ తెలియజేస్తూ సినిమాకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్ స్టార్‌బాయ్ సిద్ధు సింపుల్‌గానే కనిపిస్తున్నా స్టైలిష్ లుక్‌లో ఆకట్టుకుంటున్నారు. సిద్ధు టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ఈ మూవీపై ఆడియెన్స్‌లో మంచి అంచనాలున్నాయి.



## తుది దశకు చేరుకున్న '7జి బృందావన కాలనీ 2' చిత్రీకరణ

దక్షిణ భాషా చిత్రాలలో కల్ట్ క్లాసిక్ సినిమాగా నిలిచిన వాటిలో '7జి బృందావన కాలనీ' చిత్రం ఒకటి. సినిమా విడుదలై రెండు దశాబ్దాలవుతున్నా, ఇప్పటికీ ఎందరికో అభిమాన చిత్రంగా ఉంది. అలాంటి కల్ట్ క్లాసిక్ చిత్రానికి సీక్వెల్ గా '7జి బృందావన కాలనీ 2' రూపొందుతోంది.

శ్రీ సూర్య మూవీస్ పతాకంపై పలు అద్భుతమైన బ్లాక్ బస్టర్ చిత్రాలను అందించిన ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రేక్షకులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సీక్వెల్ చిత్రీకరణ తుది దశకు చేరుకుందని నూతన సంవత్సరం సందర్భంగా చిత్ర బృందం ప్రకటించింది. '7జి బృందావన కాలనీ 2' చిత్రానికి ప్రముఖ దర్శకుడు సెల్వరాఘవన్ దర్శకత్వం వహిస్తున్నారు. కట్టిపడేసే కథా కథనాలు, హత్తుకునే భావోద్వేగాలతో ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని అందించేలా అద్భుతంగా ఈ సీక్వెల్ ను తెరకెక్కిస్తున్నారు. మొదటి భాగంలో తన అద్భుతమైన నటనతో ప్రేక్షకుల మనసు గెలిచిన రవికృష్ణ, మరోసారి తనదైన శైలిలో మెప్పించడానికి సిద్ధమవుతున్నారు. ఆయన సరసన అనశ్వర రాజన్ నటిస్తున్నారు.


## జనవరి 24న 'గాంధీ తాత చెట్టు'

దర్శకుడిగా ప్రపంచస్థాయి గుర్తింపు సాధించిన ప్రముఖ దర్శకుడు సుకుమార్ బండ్రెడ్డి తనయురాలు సుకృతి వేణి బండ్రెడ్డి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'గాంధీ తాత చెట్టు'. పద్మావతి మల్లాది దర్శకురాలు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, గోపీ టాకీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి శ్రీమతి తబితా సుకుమార్ సమర్పకురాలు. నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్, శేష సింధురావు నిర్మాతలు. ఇప్పటికే ఈ చిత్రం పలు అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శింపబడి ఎన్నో అవార్డులు కైవసం చేసుకుంది. ఉత్తమ బాల నటిగా సుకృతి వేణి కూడా పురస్కారం పొందారు. కాగా ఈ చిత్రాన్ని జనవరి 24న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకురాలు పద్మావతి మల్లాది మాట్లాడుతూ " ప్రస్తుతం ప్రపంచంలో ఎక్కడా చూసిన ద్వేషాలు, అసూయ..ఇలా ఓ నెగెటివ్ వైబ్రేషన్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా సోషల్ మీడియాలో ఒకరి మీద ఒకరు నిందలు వేసుకోవడం.. గొడవలు ఇలా ఎన్నో ఘర్షణలు కనిపిస్తున్నాయి. ఇక సాధారణంగా మనకు అహింస అనగానే మనకు మన జాతిపిత మహాత్మగాంధీ గుర్తొస్తారు. ఇలాంటి తరుణంలో గాంధీ సిద్ధాంతాలు అభిమానిస్తూ, ఆయన బాటను అనుసరించే ఓ పదమూడేళ్ల అమ్మాయి తను పుట్టిన ఊరిని కాపాడుకోవడం కోసం ఏం చేసింది? అనేది ఆసక్తికరంగా ఉంటుంది. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు చూపించాల్సిన సినిమా. అందరి హృదయాలను హత్తుకునే భావోద్వేగాలు ఈ చిత్రంలో ఉంటాయి అన్నారు.



## 'కిస్సిక్' గాళ్ సారీ

అవును.. శ్రీలీల సారీ చెప్పింది. ఒకవేళ ఎవరినైనా అనుకోకుండా బాధపెట్టినా, కావాలని ఉద్దేశపూర్వకంగా బాధ పెట్టినా క్షమించమని అడిగే సమయమిది అని అంటోంది. నిజమే..! కిస్సిక్.. గాళ్ ఒకే ఒక్క పాటతో యువతరం గుండెల్లో ముల్లు గుచ్చింది. మనసుకు గాయం చేసింది. ఈ బాధ కొత్త సంవత్సరంలోను అలానే ఉంటుంది. అందుకే తెలివిగా ఇలా ముందే సారీ చెప్పేసింది మరి. 2024 ఎంత మంచి సంవత్సరమో గుర్తు చేసుకుంటూ 2025 కి వెల్ కం చెప్పేసింది. శ్రీలీల తన అభిమానుల కోసం ఇన్‌స్టాలో షేర్ చేసిన విషెస్ సారాంశం ఇలా ఉంది. ఇది ఎంత మంచి సంవత్సరం!! అంటూ తన ఆనందం వ్యక్తం చేసిన శ్రీలీల.. క్షమించమని చెప్పే సమయమిదని.. మీరు ఎప్పుడైనా ఎవరినైనా ఉద్దేశపూర్వకంగా లేదా అనుకోకుండా బాధపెట్టినట్లయితే సారీ చెప్పేయమని సూచించింది. 2024లో పుష్ప2లో స్పెషల్ సాంగ్ శ్రీలీలకు జాతీయ స్థాయిలో ఇమేజ్ పెంచిందనడంలో సందేహం లేదు. ఈ ఉత్సాహంలో... కవితాత్మకంగా శ్రీలీల చెప్పిన విషయం ఇలా ఉంది: ప్రజల కృషిని గుర్తించే సమయం.. ఆ క్షణం మరిచిపోతే.. విశ్వానికి కృతజ్ఞతతో ఉండాల్సిన సమయం ప్రతిదానికీ! దయగా ఉండాల్సిన సమయం , వైజర్ కూడా స్నానం చేసిన తర్వాత గీజర్‌ని స్విచ్ చేయండి.. వీటన్నింటిని కూడా మన దైనందిన దినచర్యలో భాగంగా చేసుకోవడానికి .. రాబోయే అందమైన సంవత్సరంలో ప్రజలకు మంచి సంస్కరణను అందించడానికి నిజాయితీగా ఉండాల్సిన సమయం .. నేను నిన్ను ప్రేమిస్తున్నాను.. దేవుడు నాకు పేరు ఇచ్చినందుకు ధన్యవాదాలు ప్రేమ.. ఎప్పుడూ దేన్నీ పెద్దగా తీసుకోలేదు ఎన్నటికీ కాదు ధన్యవాదాలు 2024.



## 'షష్టిపూర్తి'లోని 'ఏదో ఏ జన్మలోదో' సాంగ్ విడుదల

రూపేష్ కథానాయకుడిగా మా ఆయి ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించిన సినిమా 'షష్టిపూర్తి'. నట కిరీటి డా. రాజేంద్ర ప్రసాద్, రెండు సార్లు జాతీయ ఉత్తమ నటి పురస్కారం గెలుచుకున్న అర్చన ఇందులో ప్రధాన తారాగణం. క్లాసిక్ ఫిల్మ్ 'లేడీస్ టైలర్' విడుదలైన 38 ఏళ్ళ తర్వాత వాళ్ళిద్దరూ కలిసి నటిస్తున్న చిత్రమిది. ఆకాంక్షా సింగ్ ఇందులో రూపేష్ సరసన కథానాయికగా నటించారు. పవన్ ప్రభ దర్శకుడు. రూపేష్ చౌదరి నిర్మాత. ఈ సినిమాలోని 'ఏదో ఏ జన్మ లోదో' సాంగ్ త్వరలో విడుదల చేయనున్నట్లు న్యూ ఇయర్ సందర్భంగా వెల్లడించారు. 'ఏదో... ఏ జన్మలోదో... ఈ పరిచయం' సాంగ్ స్పెషాలిటీ ఏమిటంటే... ఇసైజ్ఞాని ఇళయరాజా సంగీతం అందించగా, ఆస్కార్ విజేత – ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి సాహిత్యం సమకూర్చారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు పవన్ ప్రభ మాట్లాడుతూ "మా సినిమాలో ఐదు పాటలు ఉన్నాయి. చైతన్య ప్రసాద్ కొన్ని పాటలకు సాహిత్యం అందించారు. ప్రత్యేకమైన సందర్భంలో వచ్చే ఓ పాటకు కీరవాణి అయితే బావుంటుందని అనిపించింది. చైతన్య ప్రసాద్ కి కీరవాణి క్లోజ్. ఆయన ద్వారా అప్రోచ్ అయ్యాము. లక్కీగా ఆ టైంలో కీరవాణి చెన్నైలో ఉన్నారు. లంచ్ టైంలో వెళ్లి కలిశాము. సిట్యువేషన్ చెప్పి సాంగ్ రాయమని రిక్వెస్ట్ చేయగా, ఓకే అన్నారు. రామ్, భాగ్య శ్రీ జోడీ క్యూట్ గా ఉందని అందరూ చెబుతున్నారు. సినిమాలో వీళ్లిద్దరి మధ్య వచ్చే సీన్లు హైలైట్ అవుతాయి" అని దర్శక నిర్మాతలు తెలిపారు.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**